www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 100 | బుధవారం | 05, ఫిబ్రవరి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై చర్యలు?

- తీన్మార్ మల్లన్నకు షోకాజ్ నోటీసులు పంపాలని నిర్ణయం



**హైదరాబాద్,(వార్త వేదిక సూర్య):** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది. ఆయనకు షోకాజ్ నోటీసులు పంపాలని క్రమశిక్షణ కమిటీ నిర్ణయించింది. మల్లన్న ఓ వర్గాన్ని తీవ్రంగా దూషించారని, సొంత పార్టీపైనే విమర్శలు చేస్తున్నారని నాయకులు, కార్య కర్తలు ఫిర్యాదులు చేస్తున్న నేపథ్యంలో హైకమాండ్ ఈ నిర్ణయం తీసుకుంది.

# బీసీలకు 42 శాతం సీట్లు ఇస్తా..

- అన్ని పార్టీలూ బీసీలకు 42 శాతం సీట్లు ఇవ్వాలి
- సర్వేలో పాల్గొనని వారికి మైకు ఇవ్వొద్దు
- సర్వేకి కేటీఆర్, హరీష్‌రావు భయపడ్డారు
- అందుకే సర్వేలో పాల్గొనలేదు
- దేశానికి ఆదర్శం కులగణన
- ఈ ఘనత రాహుల్‌గాంధీదే
- సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య రాజకీయ మరియు కుల సర్వే- 2024 నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి
- కుల సర్వే- 2024 నివేదిక అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి 04(వార్తా వేదిక సూర్య):** తెలంగాణలో రాజకీయంగా, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం సీట్లు కేటాయిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. అన్ని రాజకీయ పార్టీలు కూడా బీసీలకు 42 శాతం సీట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కుల సర్వేను మొత్తం నాలుగు భాగాలుగా విభజించి నట్లు తెలిపారు. వాటిలో మొదటి మూడు భాగాలను సభలో ప్రవేశపెడుతున్నామని ఆయన పేర్కొన్నారు. నాలుగో భాగంలో పౌరుల వ్యక్తిగత సమాచారం ఉన్నందున, వ్యక్తిగత గోప్యత చట్టం ప్రకారం దానిని సభలో ప్రవేశపెట్టలేమని ఆయన స్పష్టం చేశారు.

మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్ రావు సహా పలువురు బీఆర్ఎస్ నేతలు కుల గణన సర్వేలో పాల్గొనలేదని విమర్శించారు.

అసెంబ్లీలో సామాజిక, ఆర్థిక, కుల గణనపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ నేతలు సర్వేలో ఎందుకు పాల్గొనలేదో చెప్పాలని.. సర్వేలో పాల్గొనని వారికి, ఈ సభలో మాట్లాడే అవకాశం ఇవ్వవద్దని సభాపతికి ఆయన విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేలు పద్మారావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మహబూబ్ నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ కూడా సర్వేలో పాల్గొనలేదని రేవంత్ రెడ్డి తెలిపారు.

సర్వే ఫారంలో భూముల వివరాలు అడిగే కాలమ్ ఉన్నప్పటికీ, ఎవరూ సమాచారం ఇవ్వలేదని ఆయన పేర్కొన్నారు. భూముల వివరాలు అడిగితే కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు భయపడి సర్వేలో పాల్గొనలేదని ముఖ్యమంత్రి ఆరోపించారు.

దేశంలో బలహీనవర్గాలకు సంబంధించి ఇప్పటి వరకు సహేతుకమైన సమాచారం లేదు. దీంతో రిజర్వేషన్లు అమలు చేసే క్రమంలో ఇబ్బందులు తలెత్తుతున్న పరిస్థితి ఉంది. 1931 తరువాత భారతదేశంలో ఇప్పటి వరకు బలహీన వర్గాల సంఖ్య ఎంతో తేల్చలేదు. జనాభా లెక్కల్లోనూ బలహీనవర్గాల లెక్కలు పొందుపరచలేదు.

అందుకే భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ రాష్ట్రంలో కులగణన చేస్తామని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కులగణనపై అసెంబ్లీలో తీర్మానం చేశాం. కులగణన ప్రక్రియను పూర్తి చేసి ఇవాళ నివేదికను సభలో ప్రవేశ పెట్టాం. ప్రతీ గ్రామంలో, తండాల్లో ఎన్యూమరేటర్లు పకడ్బందీగా వివరాలు సేకరించారు. ప్రతీ 150 ఇండ్లను ఒక యూనిట్ గా గుర్తించి, ఎన్యూమరేటర్లను కేటాయించి వివరాలు సేకరించాం. 76 వేల మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు 36 రోజులు కష్టపడి ఈ నివేదికను రూపొందించారు. రూ.160 కోట్లు ఖర్చుచేసి ఒక నిర్దిష్టమైన పకడ్బందీ నివేదిక రూపొందించాం. పూర్తిస్థాయి చట్టబద్ధత కల్పించేందుకు కేబినెట్ ఆమోదం తరువాత సభలో ప్రవేశపెట్టాం. 56 శాతం ఉన్న బీసీలకు సముచిత గౌరవం కల్పించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాం. దేశానికి ఆదర్శంగా నిలిచేలా నివేదికను రూపొందించడానికి కృషి చేసిన అందరికీ అభినందనలు తెలియజేస్తున్నా. రాష్ట్రంలో డేటా ఎంట్రీ 20.11.2024న ప్రారంభమై 25.12.2024న పూర్తయింది. డేటా ఎంట్రీ పూర్తి చేయడానికి మొత్తం 36 రోజులు పట్టింది. 2024 ఫిబ్రవరి 4న మంత్రి మండలి తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా సర్వే అన్ని అంశాల్లో ఒక సంవత్సరం లోపున విజయవంతంగా పూర్తి చేయబడింది. మిగతా 2లో..

## రెడ్లను దూషిస్తే సహించేది లేదు

- పార్టీలో ఉంటూ ప్రభుత్వంపై ఎలా విమర్శిస్తారు?
- గెలుపోటములు ప్రజాధీనం
- మేం మల్లన్న కోసం పనిచేయలేదా?
- మా పార్టీ అభ్యర్థిని మేమెలా ఓడిపోవాలని కోరుకుంటాం?
- తీన్మార్ మల్లన్నపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిఫైర్



**హైదరాబాద్, ఫిబ్రవరి 04 (వార్తా వేదిక సూర్య):** కాంగ్రెస్ బీ ఫారంపై పోటీ చేసి గెలిచిన తీన్మార్ మల్లన్న.. ఇప్పుడు అదే ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేయడం సరికాదు. వ్యక్తిగతంగా తనను విమర్శిస్తే పట్టించుకోను. కానీ ఒక కులాన్ని దూషిస్తే ఏమాత్రం సహించేది లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ బీసీ నేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బీసీ సభను ఏర్పాటు చేసి ఇతర కులాలను దూషించడం సరికాదని మంత్రి అన్నారు. గెలుపోటములను నిర్ణయించేది వ్యక్తులు కాదని, ప్రజ లు. ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో తీన్మార్ మల్లన్న గెలుపు కోసం పని చేశామని భారీ ర్యాలీ నిర్వహించి, అన్ని వర్గాలను మెప్పించి గెలిపించు కున్నామని మంత్రి తెలిపారు. తాను జిల్లాకు మంత్రిగా ఉండి పార్టీ నుండి పోటీకి దింపి, అతను ఓడిపోవాలని కోరుకుంటానా? బీసీల అభివృద్ధి కోసం కాంగ్రెస్ మంచి నిర్ణయం తీసుకుందన్నారు. ఎస్సీ వర్గీకరణ, కుల గణనపై అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. కేంద్రం అంగీకరిస్తే ఫర్వాలేదని, లేకుంటే తమ పార్టీ మాత్రం రిజర్వేషన్లను అమలు చేస్తుందని తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులకు ఉన్న ఆస్తులు ఎన్నో చెప్పాలంటే, ఓ పుస్తకమే రాయాలని ఎద్దేవా చేశారు. కుల గణన సర్వేలో కవిత మినహా కేసీఆర్ కుటుంబం పాల్గొనలేదన్నారు.

## మనోళ్ళు అమెరికాలో 18 వేల మంది అక్రమ నివాసం!

- వెనక్కి పంపుతున్న అమెరికా
- సహకరిస్తున్న భారత ప్రభుత్వం



**వాషింగ్టన్:** అమెరికాలో భారతీయులు సుమారు 18 వేల మంది అక్రమంగా నివసిస్తున్నట్టు అక్కడి అధికారులు గుర్తించారు. వారిని ప్రత్యేక విమానంలో భారతదేశానికి పంపుతున్నారు. ఇందుకు భారత ప్రభుత్వం కూడా సహకరిస్తోంది. అమెరికా నుంచి భారత్‌కు అక్రమవలసదారుల విమానం సీ-17 మిలటరీ ఎయిర్‌క్రాఫ్ట్‌లో పంపుతోంది. మొత్తం 205 మందితో టెక్సాస్ నుంచి ఆ విమానం బయలుదేరింది. డిపోర్టేషన్ ప్రక్రియ ద్వారా వరుసగా అందరినీ వెనక్కి పంపేందుకు అమెరికా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది.

## స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లపై స్పష్టత ఇవ్వాలి

- కేవలం ప్రకటనల వల్ల ఉపయోగం లేదు
- అన్ని వర్గాల జనాభా తగ్గి కేవలం ఒక వర్గం జనాభా ఎలా పెరుగుతుంది ?
- శాసనమండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్, ఫిబ్రవరి 04(వార్తా వేదిక సూర్య):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ల పెంపుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కులగణనపై మంగళవారం నాడు శాసన మండలిలో జరిగిన చర్చలో ఎమ్మెల్సీ కవిత పాల్గొని మాట్లాడారు.

కులగణన విషయంలో తదుపరి కార్యాచరణను ప్రభుత్వం ప్రకటిస్తుం దని అందరూ భావించారని, కానీ రెండు రోజుల క్రితం కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకరుల సమావేశంలో చెప్పిన విషయాలనే, ప్రకటన రూపంలో కౌన్సిల్లో చెప్పడం ద్వారా ఉపయోగ మేమిటో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు.

అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు రిజర్వేషన్లను పెంచిన తర్వాత ఎన్నికలు నిర్వహిస్తారా లేదా అన్నది ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీలను, బీసీ ముస్లింల జనాభాను వేరు చేసి ప్రభుత్వం చెబుతుందని, ఇది కేవలం జనాభాను తక్కువ చేసి చూపించాలన్న ఉద్దేశంతోనే ఇలా చేస్తున్నారని అనుమానాలు కలుగుతున్నాయన్నారు. కాబట్టి ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన కార్యాచరణను ప్రకటించాలని ప్రతిపాదించారు.

ఇంతవరకు కచ్చితంగా డేటానే లేదని ప్రభుత్వం చెప్పడం సరికాదని సూచించారు. "2011 జనాభా లెక్కలు అందుబాటులో ఉన్నాయి. అంతర్జాతీయంగా, దేశీయంగా 10 సంవత్సరాలలో సగటున 13.5 శాతం జనాభా పెరుగుతుందన్నది అంచనా. ఆ లెక్కన ఇప్పుడు తెలంగాణ జనాభా 4 కోట్ల 18 లక్షలు ఉండాలి. ప్రభుత్వం చేపట్టిన సర్వేలో ఎస్సీ ఎస్టీ బీసీల జనాభా తగ్గినట్లు, ఓసీల జనాభా కనిపిస్తుంది. అన్ని వర్గాల జనాభా తగ్గి కేవలం ఒక వర్గం జనాభా ఎలా పెరుగుతుంది ?" అని ప్రశ్నించారు.

తమ ఇళ్లకు సర్వే చేయడానికి ఎన్యుమరేటర్లు రాలేదని ప్రజల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయని సభ దృష్టికి తీసుకొచ్చారు. కాబట్టి మరోసారి వారి వివరాలను సేకరించడానికి ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటుందో చెప్పాలని డిమాండ్ చేశారు.

## బీసీల గౌరవం కోసమే కుల సర్వే-2024

- సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి 04(వార్తా వేదిక సూర్య):** దేశంలో బలహీనవర్గాలకు సంబంధించి ఇప్పటి వరకు సహేతుకమైన సమాచారం లేదు. దీంతో రిజర్వేషన్లు అమలు చేసే క్రమంలో ఇబ్బందులు తలెత్తుతున్న పరిస్థితి ఉంది. 1931 తరువాత భారతదేశంలో ఇప్పటి వరకు బలహీన వర్గాల సంఖ్య ఎంతో తేల్చలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య రాజకీయ కుల సర్వే-2024 నివేదిక అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. జనాభా లెక్కల్లోనూ బలహీనవర్గాల లెక్కలు పొందుపరచలేదు. అందుకే భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ రాష్ట్రంలో కులగణన చేస్తామని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కులగణనపై అసెంబ్లీలో తీర్మానం చేశాం. కులగణన ప్రక్రియను పూర్తి చేసి మంగళవారం నివేదికను సభలో ప్రవేశపెట్టామన్నారు. సీఎం ఇంకా ఏమన్నారంటే..

ప్రతీ గ్రామంలో, తండాల్లో ఎన్యూమరేటర్లు పకడ్బందీగా వివరాలు సేకరించారు. ప్రతీ 150 ఇళ్ళను ఒక యూనిట్ గా గుర్తించి ఎన్యూమరేటర్లను కేటాయించి వివరాలు సేకరించాం. 76 వేల మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు 36 రోజులు కష్టపడి ఈ నివేదికను రూపొందించారు. రూ.160 కోట్లు ఖర్చుచేసి ఒక నిర్దిష్టమైన పకడ్బందీ నివేదిక రూపొందించాం. పూర్తిస్థాయి చట్టబద్ధత కల్పించేందుకు కేబినెట్ ఆమోదం తరువాత సభలో ప్రవేశపెట్టాం. 56 శాతం ఉన్న బీసీలకు సముచిత గౌరవం కల్పించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాం.

## కులగణన సర్వే తప్పులతడక

**రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర**



**హైదరాబాద్, ఫిబ్రవరి 04(వార్తా వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం జరిపించిన కులగణన సర్వే తప్పులతడకగా,కాకి లెక్కలతో అశాస్త్రీయంగా ఉందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం 2011లో జరిపించిన లెక్కల ప్రకారం తెలంగాణ జనాభా 3 కోట్ల 50 లక్షల 3674కాగా,2014 సమగ్ర కుటుంబ సర్వే (SKS) ప్రకారం 3 కోట్ల 68లక్షల 76వేల 544, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేసిన సర్వేలో జనాభా 3 కోట్ల 70 లక్షల 77 వేల 544 గా నమోదయ్యిందన్నారు.పదేళ్లలో తెలంగాణ జనాభా కేవలం 2లక్షలు మాత్రమే పెరిగిందని ఈ ద్వారా పేర్కొనడం విడ్డూరంగా ఉందని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో వ్యాఖ్యానించారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 2014లో జరిపించిన SKS ప్రకారం బీసీలు (ముస్లింలలోని బీసీలు కాకుండా) 52% అని నిర్ధారణ కాగా,అదిప్పుడు 46%శాతమేనని ప్రభుత్వం వెల్లడించడం, 6% తగ్గించి చూపడం దారుణమని ఆవేదన చెందారు.

బీసీల జనాభాను తగ్గించి చూపడమే కాక,ఈ తప్పులతడక సర్వే నివేదికను మంత్రిమండలి ఆమోదించడం, చట్టసభల్లో ప్రవేశపెట్టి ప్రజలకు తప్పుడు సమాచారమిచ్చి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం తీవ్ర అభ్యంతరకరమన్నారు. రాజ్యాధికారంలో బీసీలను భాగస్వాములను చేయాలన్న చిత్తశుద్ధి అధికార పార్టీలో పూర్తిగా లోపించిందని ఎంపీ వద్దిరాజు మండిపడ్డారు.కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేసే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి ఏ కోశానా కూడా లేదనేది ఈ అశాస్త్రీయ కులగణన సర్వేతో తేటతెల్లమయ్యిందన్నారు. బీసీలలో అత్యధిక సంఖ్యలో ఉన్న మున్నూరుకాపు,యాదవ, ముది రాజ్, కుర్మలకు మంత్రివర్గంలో చోటివ్వకపోవడం, రాజ్యాధికారంలో న్యాయమైన వాటా దక్కకపోవడం శోచనీయమని ఎంపీ రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు.

ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్స్ కల్పించాలని, కేబినెట్ విస్తరణలో 4 గురు బీసీలకు స్థానం కల్పించాలని ఎంపీ వద్దిరాజు కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేశారు. అన్ని రంగాలలో తీవ్ర అన్యాయానికి గురవుతున్న బీసీలను బీఆర్ఎస్ మరింత సంఘటితపరుస్తూ న్యాయమైన హక్కులు,వాటా కోసం నిరంతరం పోరాడుతుందని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.



## కేసీఆర్‌కు మోదీ సంతాప సందేశం

- కేసీఆర్ అక్క మృతిపై మోదీ దిగ్భ్రాంతి
- కుటుంబానికి మద్దతుగా ఉంటానని లేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 04 (వార్తా వేదిక సూర్య):** మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అక్క చీటి సకలమ్మ ఇటీవల కన్నుమూసిన నేపథ్యంలో ప్రధాని మోదీ, కేసీఆర్ కు సంతాప సందేశాన్ని పంపారు.ఆమె మానవతా విలువలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు. కుటుంబ సభ్యులకు ఆమె అందించిన విలువలు, మార్గదర్శనం ప్రేరణగా నిలుస్తాయని చెప్పారు. ఆమెతో గడిపిన మధుర జ్ఞాపకాలు ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని, మనోబలాన్ని ఇస్తాయని అన్నారు. ఆమె మృతి పట్ల సంతాపాన్ని తెలుపుతున్నానని చెప్పారు. కేసీఆర్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని అన్నారు. ఈ విషాద క్షణాలను అధిగమించే శక్తి, సహనాన్ని కుటుంబసభ్యులు పొందాలని లేఖలో పేర్కొన్నారు.

అక్క మరణంతో బాధాతప్త హృదయంతో ఉన్న కేసీఆర్‌కు, వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తున్నానని, సకలమ్మ మరణవార్త తెలుసుకుని దిగ్భ్రాంతి చెందానని, ఈ ఘటన తనను బాధకు గురి చేసిందని తెలిపారు. ఆమె మరణం కుటుంబ సభ్యులకు తీరని లోటు అని అన్నారు. సకలమ్మ అనురాగశీలి, మానవీయ దయా గుణాలు కలిగిన గొప్ప వ్యక్తి అని లేఖలో పేర్కొన్నారు.

## మల్లన్నను కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేయండి

- రెడ్లను దూషించారు.. చర్య తీసుకోండి
- పోలీసులకు రెడ్డి సంఘం ఫిర్యాదు

**హైదరాబాద్, ఫిబ్రవరి 04 (వార్తా వేదిక సూర్య):** రెడ్లను బహిరంగంగా దునుమాడిన కాంగ్రెస్ బీసీ నేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై రెడ్డి సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసిన రెడ్డి సంఘం.. తమ కులాన్ని దూషించి నందుకు



ఆయనపై చర్యలు తీసుకోవాలని తెలంగాణలోని వివిధ పోలీసుస్టేషన్లలో ఫిర్యాదు చేయడం చర్చనీయాంశ మయింది. కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై తెలంగాణ రెడ్డి సంఘం నేతలు పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. తమ కులాన్ని దూషించారని, వెంటనే ఆయనపై చర్యలు తీసు కోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. వరంగల్‌లో తీన్మార్ మల్లన్న బీసీ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రెడ్డి సామాజిక వర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేశా రంటూ రెడ్డి సంఘం నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెడ్లను కుక్కలతో పోల్చుతూ దూషించారని మండిపడు తున్నారు. తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మల్లన్నపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డీజీపీని కలిసి కోరారు.



## ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యా ప్రమాణాలు మెరుగుకై ఉన్నత విద్యా మండలి ప్రత్యేక చొరవ తీసుకోవాలి : లింగం గౌడ్

**సికింద్రాబాద్, ఫిబ్రవరి 04 (వార్తా వేదిక సూర్య):**
ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రతి సంవత్సరం విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయని వాటిని మెరుగుపరచడానికి ఉన్నత విద్యా మండలి ప్రత్యేక చొరవ తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టుగా ప్రొఫెసర్లు అందుబాటులో ఉండడం లేదని,ల్యాబ్ లో పరికరాలు కూడా నాసిరకమైనవి ఉంటున్నాయని,అరకొర వసతులతో నడిపిస్తున్న ఇంజనీరింగ్ కళాశాల బండారం బయటపడాలంటే ఉన్నత విద్యా మండలి, విద్యాశాఖ, విజిలెన్స్ ఆకస్మిక తనిఖీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. లక్షలకు లక్షల రూపాయల ఫీజులు తీసుకుంటూ విద్యార్థుల జీవితాలతో చెలగాడమాడితే ఊరుకునేది లేదని ఈ సందర్భంగా జాజుల హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు ఊర శ్రీనివాస్ బీసీ విద్యార్థి సంఘం నాయకులు గోదా రవీందర్ పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గమ్మ పండుగ వేడుకలు

**పెద్దవంగర, ఫిబ్రవరి 04 (వార్తా వేదిక సూర్య):** పెద్దవంగర మండలంలోని పోచారం గ్రామం రేఖ్య తండాలో జరిగిన దుర్గమ్మ పండుగ వేడుకలకు పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో మండల నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో అమ్మవారిని పూజించారు..



ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. దుర్గమ్మ పండుగ అనేది భక్తి, ఆధ్యాత్మికత, సంస్కృతి కలయిక. అమ్మవారి కృపతో మన గ్రామాలు అభివృద్ధి చెందాలి, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి" అని అన్నారు. గ్రామ దేవతల పూజలు మనకు ఆధ్యాత్మిక శాంతిని, నూతన ఉత్సాహాన్ని ప్రసాదిస్తాయి. ఈ పండుగను గ్రామస్థులందరూ కలిసికట్టుగా జరుపుకోవడం ఎంతో ఆనంద దాయకం" అని చెప్పారు. ఎమ్మెల్యే నాయకత్వంలో పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మరింత మంది ప్రజలకు అందించేందుకు నా పూర్తి సహాయ సహకారం ఉంటుంది అని హామీ ఇచ్చారు..




## జాతీయ సమైక్యత క్యాంపుకు తెలంగాణ జేఎన్టీయూ విద్యార్థులు

**సంగారెడ్డి, ఫిబ్రవరి 4 (వార్తావేదిక సూర్య):** నర్సాపూర్ పశ్చిమగోదావరిలో నిర్వహించిన ఏడు రోజుల జాతీయ సమైక్యత క్యాంపుకు తెలంగాణ కు చెందిన జేఎన్టీయూ తరుపున సీఎంఆరిటీ స్టాఫ్ ఓ నిఖిలా మరియు తెలంగాణ యూనివర్సిటీ నుండి పి. సుదర్శన్ కాంటింజెంట్ లీడర్స్‌గా, మరియు విద్యార్థులు






సీఎంఆరిటీ నుండి పావని అలేఖ్య ,జేఎన్టీయూ సుల్తాన్‌పూర్ నుండి డి. మణికంత తదుపతి విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ శిబిరంలో 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ శిబిరం ద్వారా విద్యార్థులు సమైక్యత, క్రమశిక్షణ, జాతీయత భావాలు పెంపొందించుకోవడం, భిన్న సంస్కృతులను అవగాహన తదితర అంశాలపై కార్యక్రమం నిర్వహించారు. ఈ ఏడు రోజులు జాతీయ సమైక్యత శిబిరానికి ముఖ్య అతిథిగా వై ఎన్ కాలేజ్ వైస్ ఛాన్స్ లర్ శ్రీనివాసరావు, సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ చిన్ని మల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అకస్మాత్తుగా చిలుకూరు గ్రామాన్ని సందర్శించిన మత్స్య శాఖ అధికారులు

**మొయినాబాద్, ఫిబ్రవరి 04 (వార్తా వేదిక సూర్య):**
మండల పరిధిలోని చిలుకూరు మత్స్య సహకార సంఘం సందర్శించిన మత్స్యశాఖ ప్రధాన కార్యాలయం జాయింట్ డైరెక్టర్ వి. శ్రీనివాస్ డిప్యూటీ డైరెక్టర్ టి. శ్రీనివాస్ రంగారెడ్డి జిల్లా మత్స్యశాఖ అధికారి బి. పూర్ణిమ చిల్కూర్ గ్రామాన్ని సందర్శించడం జరిగింది మత్స్యకార భవనం దగ్గర ఉన్న గవర్నమెంట్ ల్యాండ్ ఎక్కడ చూయించిన లేనిపక్షంలో ముదిరాజ్ భవనం ఖాళీ స్థలంలో కొత్త టెక్నాలజీతో మార్కెట్ సంఘం చేపలు అమ్ముటకు దాంతోపాటు స్టోరేజ్ చేసుకొనుటకు మినీ ట్యాంక్ ను ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు చిలుకూరు మత్స్యకార సంఘానికి ఎలాంటి సమస్య ఉన్న ఏమి అవసరమో మాకు తెలియజేస్తే మేము అందుబాటులోకి తెస్తామని వారు తెలిపారు అధ్యక్షుడు వైస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ చిలుకూరు మత్స్యకార సొసైటీని మోడల్ సొసైటీ గా తీర్చిదిద్దాలని రంగారెడ్డి జిల్లాలోనే చేపల అమ్మకం ఉదయం సాయంత్రం 500ల కేజీల పైచిలుకు చేపలను ఇక్కడ విక్రయించడం జరుగుతుంది అందుకని



మా గ్రామాన్ని మోడల్ సొసైటీగా మార్చాలని మా గ్రామంలో నూతన



టెక్నాలజీతో డిపార్ట్మెంట్ వద్ద మత్స్య సహకార సంఘం ఏమేమి ఉన్నాయో అందుబాటులోకి తేవాలని అధ్యక్షులు మంచి రేవుల శ్రీరాములు ముదిరాజ్ , వైస్ ప్రెసిడెంట్ గరుగు రాజు ముదిరాజ్, తేవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రధాని మోడీ ప్రజారంజక పాలనను అందిస్తున్నారు

**- కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** ప్రజా రంజక పరిపాలన అందిస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ జన రంజకమైన బడ్జెట్ ను ప్రవేశపెట్టారని కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు చేసిన సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలుపుతూ కాటేదాన్ బీజేపీ పార్టీ కార్యాలయం ఆవరణలో డివిజన్ అధ్యక్షుడు అడికే జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్ 2025-26 మధ్య తరగతి ప్రజలు, రైతు సంక్షేమానికి అభివృద్ధికి బాటలు వేస్తూనే అన్ని వర్గాలకు సమ న్యాయం చేసే బడ్జెట్ అని ఆయన అన్నారు. వికసిత భారత్ లక్ష్యాలను చేరుకునేలా రూపొందించిన బడ్జెట్ అని పేర్కొన్నారు. చిన్న పరిశ్రమలు అప్పన్న హస్తాన్ని అందించిన బడ్జెట్ అని తెలిపారు. రాష్ట్రాల ప్రయోజ నాలను పెద్ద పీట వేస్తూ సహకార సమైక్య స్ఫూర్తిని గౌరవించిన, అని సంక్షేమ పథకాలకు నిధులను పెంచడం హర్షణీయమన్నారు.

ఈ కార్యక్రమంలో జోగి, రవి, రావుల భాస్కర్, పి.మల్లేష్ యాదవ్, ఎన్.జగన్, సంతూగౌడ్,టి.చిన్న, మురళీధర్ రెడ్డి, వెంకట రమణ, బీ.లక్ష్మీ, అంజమ్మ, ఏ. శంకర్ రెడ్డి,వీ.శ్రీనివాస్, గోపాల్ నాయక్, పోపాట్, ప్రభాకర్, సురేష్, శంకర్, యకులు తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరు బాలాజీ ఫార్మసి కళాశాలలో క్యాన్సర్ డే

**మొయినాబాద్ ఫిబ్రవరి 04 (వార్త వేదిక సూర్య):**
రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండల పరిధిలోని అజీజ్ నగర్ గ్రామ సమీపంలో గల చిలుకూరి బాలాజీ ఆఫ్ ఫార్మా కాలేజ్ ప్రిన్సిపల్ చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో క్యాన్సర్ డే కార్యక్రమం నిర్వహించారు అందులో భాగంగా ఖాళీ మందిరం నుంచి బండ్లగూడ జాగిర్ వరకు ర్యాలీ నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ..ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం అనేది క్యాన్సర్ అవగాహన పెంచడానికి మరియు దాని నివారణ, గుర్తింపు చికిత్సను ప్రోత్సహించడానికి ఫిబ్రవరి 4న జరుపుకునే అంతర్జాతీయ దినోత్సవ కార్యక్రమం చిలుకూరు బాలాజీ ఫార్మసి కాలేజీ విద్యార్థుల ద్వారా సమాజంలో స్మోక్ చేయడం ద్వారా వంద మందిలో 30 మంది క్యాన్సర్ బారిన పడుతున్నారు ప్రజలు ఇప్పటికైనా క్యాన్సర్ బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.
క్యాన్సర్లో కొన్ని రకాలుగా ఉంటాయని మనకు తెలియకుండానే మన బాడీలో హార్మోన్స్ ఎక్కువగా ఉత్పత్తి క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది. సాధారణంగా క్యాన్సరు నాలుగు స్టేజీలుగా విభజిస్తారు. మగవాళ్లలో క్యాన్సర్ నిర్ధారణ చేసే స్క్రీనింగ్ పరీక్షలు తక్కువగా ఉన్నాయి.




స్క్వామస్ సెల్ కార్సినోమా (చర్మంపై వచ్చే పొలుసు క్యాన్సర్ ) వచ్చిన వాళ్లకి చర్మంపై చిన్న చిన్న పుండ్లు వస్తాయి. ఆ పుండ్లు స్రవించే రక్తాన్ని పరీక్షించి క్యాన్సర్ ను నిర్ధారిస్తారు. ఆడవాళ్లలో అయితే కొన్ని పరీక్షల వల్ల క్యాన్సర్ ఎర్లీ స్టేజ్ లో ఉందో లేదో తెలుసుకోవచ్చు. 'పాప్స్మియర్', 'మామోగ్రఫీ' టెస్టుల వల్ల క్యాన్సర్ ప్రీ



మాలిగ్నెంట్ స్టేజ్ అంటే '0' స్టేజ్ లో ఉందో లేదో తెలుస్తుంది.'0' స్టేజ్లో ఉంటే జాగ్రత్తలు తీసుకుని నివారించవచ్చు. 'పాప్ స్మియర్' టెస్ట్ 35 సంవత్సరాలు దాటిన మహిళలు చేయించుకుంటే, సర్వైకల్ క్యాన్సర్ ఉందో లేదో తెలుసుకోవడం మంచిదని అన్నారు. ఈ కార్యక్రమంలోని రమేష్ బాబు, నరసింహారెడ్డి, మధుసూదనరెడ్డి, ప్రిన్సిపాల్ చంద్రశేఖరరావు, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ కేటాయింపుల్లో పేద, మధ్య తరగతి ప్రజలకు న్యాయం

**- మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షులు బి.రవి కాంత్ రెడ్డి**

**గండిపేట్, ఫిబ్రవరి 04 (వార్తా వేదిక సూర్య):**
బడ్జెట్ కేటాయింపుల్లో పేద, మధ్య తరగతి ప్రజలకు న్యాయం జరిగిందని మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షులు బి.రవి కాంత్ రెడ్డి అన్నారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని మర్రి చెట్టు సర్కిల్ వద్ద భారత ప్రధాని నరేంద్ర మోడీ క్షీరాభిషేకం చేశారు. పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా ఈ బడ్జెట్ పేద, మధ్య తరగతి వాళ్లకు ఉద్యోగులకు చిరు వ్యాపారులకు, ఎంతో మేలుచేస్తూ ఈ బడ్జెట్ అనుకూలంగా ఉందన్నారు.

సుమారుగా రూ.50 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టడం దేశ అభివృద్ధికి నిదర్శనమన్నారు. ప్రపంచంలోనే భారతదేశం ఐదవ ఆర్థిక శక్తిగా ఎదుగుతుందన్నారు. కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ వరుసగా 8వ సారి పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.







ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షులు బి రవి కాంత్ రెడ్డి, మాజీ ఎంపిటిసి ఎం రాఘవరెడ్డి, మాజీ కోఆప్షన్ మెంబర్ జై లక్ష్మి, రంగారెడ్డి జిల్లా మహిళా కార్యదర్శి ఇందిరా, మహిళా మోర్చా అధ్యక్షురాలు అనిత చౌదరి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు వినోద్, ఒబిసి మోర్చా జిల్లా కార్యదర్శి శివ, రేఖ ఆనందరావు, ఎన్ గణేష్, ఈ వెంకటేశ్వరరావు, ఓర్స్ మధు, బి శివ కుమార్, ఏ రాములు, సతీష్, మణికొండ మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం సీట్లు ఇస్తా..

**మొదటి పేజీ తరువాయి..**

ఇది సమర్థవంతమైన అమలు మరియు సకాలంలో లక్ష్యాల సాధనను ప్రతిబింబిస్తుంది.

### సర్వే నుండి లభించిన డేటా ఫలితాలు

ఈ క్రింది సర్వే డేటా మరియు ఫలితాలు పూర్తిగా తెలంగాణ నివాసితులు ఎన్యుమరేటర్లకు స్వచ్ఛందంగా చెప్పిన సమాచారంపై ఆధారపడ్డాయి: ఈ సర్వేలో నమోదైన కుటుంబాల ఆధారంగా రాష్ట్రంలో 3,54,77,554 మందిని సర్వే చేయడం జరిగింది. ఈ మొత్తం లో సామాజిక వర్గాల వారీగా సంఖ్య ఈ క్రింది విధంగా ఉంది...

SCలో 61,84,319 మంది ఉండగా ఇది మొత్తం లో 17.43 శాతంగా ఉంది.

ST లో 37,05,929 ఉండగా ఇది మొత్తం లో 10.45 శాతం. BC (ముస్లిం మైనారిటీ మినహా) లో 1,64,09,179 ఉండగా ఇది మొత్తంలో 46.25 శాతం గా ఉంది. ముస్లిం మైనారిటీల లో మొత్తం 44,57,012 ఉండగా ఇది మొత్తం లో 12.56 శాతం గా ఉంది.

ముస్లిం మైనారిటీలో BCలు 35,76,588 ఉండగా, ఇది మొత్తంలో 10.08 శాతం గా ఉంది.

ముస్లిం మైనారిటీలో OCలు 8,80,424 ఉండగా ఇది మొత్తంలో 2.48 శాతం గా ఉంది.

OCలో 56,01,539 మంది ఉండగా ఇది మొత్తంలో 15.79 శాతం గా ఉంది.

OC లలో ముస్లిం మైనారిటీలు 8,80,424, ఇది మొత్తంలో 2.48 శాతం గా ఉంది.

ముస్లిం మైనారిటీ మినహా OC లు 47,21,115 ఉండగా ఇది మొత్తంలో 13.31 శాతం గా ఉంది.


ఈ సర్వే ద్వారా సేకరించిన డేటాను షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు మరియు రాష్ట్రంలోని ఇతర బలహీన వర్గాల సంక్షేమానికి విధానాలను రూపకల్పన చేయడానికి ప్రభుత్వం ఉపయోగిస్తుంది.

ఈ చర్య సమానతా వృద్ధి పట్ల ప్రభుత్వ నిబద్ధతను మరియు తెలంగాణ ప్రజల విభిన్న అవసరాలను తీర్చే పద్ధతిని ప్రతిబింబిస్తుంది. ఇది డేటా ఆధారిత, సమగ్రత మరియు పారదర్శకత ప్రాతిపదికగా నడిచే పాలనకు నూతన దశ ప్రారంభాన్ని సూచిస్తుంది.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

### మంచానికే పరిమితమైన పేదింటి యువకునికి కార్పొరేట్ వైద్యం

**చౌటుప్పల్,ఫిబ్రవరి 4 (వార్తావేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని చిన్నకొండూరు గ్రామానికి చెందిన నిరుపేద తీగుళ్ల భాను సంవత్సరం క్రితం గ్రామపంచాయతీ ట్రాక్టర్ వెనుక నుండి ఢీ కొట్టిన ఘటనలో తీవ్రంగా గాయపడి మంచానికే పరిమితమైన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జనవరి 26న ఇంటికి వెళ్లి పరామర్శించి ప్రమాదం వివరాలు తెలుసుకున్నారు. భాను కోలుకోవడానికి ఆర్థిక సాయంతో పాటు హైదరాబాదులో మెరుగైన చికిత్స అందిస్తానని ఆరోజు కుటుంబానికి హామి ఇచ్చిన ఎమ్మెల్యే ఈరోజు తాను ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. తన సిబ్బంది ద్వారా బాను వైద్య రిపోర్టులు తెప్పించి హైదరాబాద్ జూబ్లీహిల్స్ అపోలో డాక్టర్ల ను కన్సల్ట్ అయ్యి మంగళవారం ఉదయం తన సొంత



ఖర్చులతో చిన్నకొండూరు గ్రామానికి ప్రత్యేక అంబులెన్సు పంపించి భానును అపోలో ఆసుపత్రికి తీసుకొచ్చి మెరుగైన వైద్యం చేయిస్తున్నారు. వైద్యం ఎలా అందుతుందని స్వయంగా ఆసుపత్రికి వెళ్లి తెలుసుకొని డాక్టర్స్ తో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని కోరారు. ఈ సందర్భంగా భాను కుటుంబ సభ్యులు పేదలమైన మాకు దగ్గరుండి చికిత్స చేయిస్తున్న కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి ని హత్తుకుని కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ భాను కోలుకునేల చేస్తానని కుటుంబ సభ్యులకు మరోసారి హామీ ఇచ్చారు.





## ఫిబ్రవరి 7న హైదరాబాద్ నడిబొడ్డున
# లక్ష డప్పులు వెయ్యి గొంతులు

మహేశ్వరం, ఫిబ్రవరి 04 (వార్తా వేదిక సూర్య): పద్మశ్రీ అవార్డు గ్రహీత అభినవ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాదిగల ముద్దుబిడ్డ మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు లక్షల డప్పులు వేల గొంతుకల సంస్కృతిక కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఈనెల 7వ తారీఖు నాడు చలో హైదరాబాద్ పిలుపులో భాగంగా బాలాపూర్ మండల్ నాధర్ గుల్ గ్రామంలోని మాతృదేవోభవ అనాధ ఆశ్రమం లో అనాధల కొరకు కృష్ణ మాదిగ, చేసినటువంటి పోరాటాన్ని గుర్తుంచుకొని మాతృదేవోభవ వ్యవస్థాపకులు గట్టు గిరి, ఆధ్వర్యంలో మంద కృష్ణ అన్నగారి సేవలను గుర్తు చేసుకుంటూ వేల గొంతుకల లక్షల డబ్బుల కార్యక్రమానికి వారు మద్దతు తెలపడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ బాలాపూర్ మండల్ ఇంచార్జ్ తోట్ల శ్రీనివాస్ మాదిగ పాల్గొన్నారు వారు మాట్లాడుతూ భారతదేశంలో ఉన్నటువంటి అభాగ్యులకు అనాధలకు ఆధార్ కార్డు ఐడెంటి కార్డు వారికి పెన్షన్ ఇవ్వాలని ఇంద్ర పార్క్ వద్ద ధర్నా చేసి కొనియాడిన వ్యక్తి మందకృష్ణ మాదిగ అని గుర్తు చేశారు అదేవిధంగా నాదర్గుల్లో అంబేద్కర్ స్టాచు వద్దా గోడపత్రిక రిలీజ్ చేయడం జరిగింది.

ఈ యొక్క కార్యక్రమంలో వంక ఉపేంద్ర మాదిగ, బాలాపూర్ మండల అధికార ప్రతినిధి, ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది మరియు ఎమ్మార్పీఎస్ నాదర్గుల్ గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు పుట్టగల్ల వంశీ మాదిగ కోశాధికారి చిర్ర బలరాం, మాదిగ వంక రాజు, మాదిగ ఇంద్రపల్లి కుమార్, మాదిగ పుట్టగల్ల రాహుల్, మాదిగ వంక రాకేష్, మాదిగ వంక మధు, మాదిగ డప్పు యాదయ్య, మాదిగ మదారి మైపాల్, మాదిగ కర్రె రాజు కుమార్, మాదిగ తదితరులు పాల్గొన్నారు...

# హనుమాన్ టెంపుల్ ముందున్న భూమి ఏమైపోతుంది

**మహేశ్వరం నియోజకవర్గం**
**ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్న**
**మహేశ్వరంలో ఇలాంటి మార్పు లేదు**
**హనుమాన్ టెంపుల్ ముందున్న భూమి ఏమైపోతుంది**
**ప్రతి ఏడు జాతర జరిగె స్థలంలో ప్లాట్లుగా మారాయి**



మహేశ్వరం, ఫిబ్రవరి 04 (వార్తా వేదిక సూర్య): మహేశ్వరం కాంసెన్సీ ఏర్పాటయి 22 సంవత్సరాలు అయినా ఈ 22 సంవత్సరాలలో మహేశ్వరంలో ఎలాంటి మార్పు రాలేదు. మహేశ్వరం హనుమాన్ టెంపుల్ ముందున్న ప్రభుత్వ స్థలాన్ని స్థానిక పెద్దలందరూ కలిసి మూడు సర్వేలు నెంబర్లుగా మార్చి కబ్జా చేశారు, మహేశ్వరం గ్రామంలోకి ఎంట్రీ అవుతుంటే రోడ్డు ఇరువైపులా శివాలయం దర్గా పక్కనే ఉన్నాయి అక్కడ ఎన్నో ప్రమాదాలు కూడా జరిగాయి ప్రతి ఒక్కరికి తెలుసు ఆ రోడ్డు విషయంలో స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి చాలాసార్లు విన్నవించుకోగా వాళ్ళు పట్టించుకోలేదు.

మహేశ్వరం నియోజకవర్గం ప్రజలు కేవలం అభివృద్ధి పనులే కోరుకున్నారు, తప్ప పార్టీ మారే వాళ్ళని కాదు,మహేశ్వరం నియోజకవర్గం పైన ఎందుకు సవతిపోరు, చూపిస్తున్నారు ఇద్దరు స్థానికులు కాదన అలాగే దాదాపు 14 ఏళ్లు కాంగ్రెస్ ఇన్చార్జిగా పనిచేస్తున్న కిచ్చన్న లక్ష్మారెడ్డి, మీరు స్కూల్లు తిరుగుతున్నారు తప్ప ఒక్కసారి విప్రో కంపెనీ వద్ద ఉన్న డిగ్రీ కాలేజ్ కి వచ్చి ఒక కాఫీ తాగి అక్కడ ఒక్క గంటసేపు ఉండండి మీకు అక్కడ ఉన్న పరిస్థితులు తెలుస్తాయి, ఇప్పుడు ఏదైతే డిగ్రీ కాలేజు గడికోట స్కూల్ ను కంపెనీలు వద్ద పెడతానన్నారు కదా అక్కడ ఉన్నా కంపెనీ పొల్యూషన్లకు మా పిల్లలు చావలా ఇద్దరు ఎమ్మెల్యేలకు విసురుతున్న సవాల్ మీరు చుట్టుపక్కల ఉన్న కంపెనీలో ఎంతోమంది లేబర్ వర్క్ చేస్తున్నారు, తప్ప ఎంప్లాయిమెంట్ ఉంది తెలుసుకోండి, మన దగ్గర పీజీలు ఎంబీఏ లు చేసిన వాళ్ళు చాలామంది ఉన్నారు, ఇప్పటివరకు ఎవరికి కూడా ఎవరికి ఎంప్లాయిమెంట్ లేదు లేబర్ వరకు తప్ప మంచి పొజిషన్లో కూడా ఎవరూ లేరు లోకల్ వారికి మంచి పొజిషన్లో ఉన్న జాబులు పెట్టేయండి. ఏదైతే కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో గెలిచిందో వాళ్ల ప్రతి ఒక్కరు, లోకల్ వాళ్లకే ఉద్యోగాలు చేయాలి అనే జీవో పాస్ చేసింది కానీ మన దగ్గర కేవలం లేబర్ పని మాత్రమే చేయాలా మంచి ఉద్యోగాలు చేయొద్దా,చుట్టుపక్కల ఉన్న ప్రతి లోకల్ వాళ్ల చీపురు పాటుకొన్ని ఊకె వాళ్ళు తప్ప ఎవరికి మంచి పోసిషన్ లో ఉద్యోగం లేదు

సబితా ఇంద్ర రెడ్డి,కి ఏదైతే పథకాల మంత్రి అని బ్రాండ్ పేరు పెట్టారో ఆమె శిలాపథకాలకు తగ్గట్టే పని చేస్తున్నారు, ఇప్పటివరకు ఏ పని పూర్తి కాలేదు అన్ని పనులు పెండింగ్లోనే ఉన్నాయి,

ఎలక్షన్ టైం లో మీరు ఇచ్చిన కుల సంఘాల జీవోలు అన్ని నామమాత్రం వేనా నిజమైనవి కాదా నిజమైనవి అయితే ఎందుకు ఇప్పటి వరకు పనులు, ప్రారంభించలేదు, ఒక్కొక్క కుల సంఘం వాళ్ళు లక్ష రూపాయలు పెట్టి ప్రోగ్రాం చేశారు వాళ్ళందరూ ఆ డబ్బులు నెత్తికొట్టుకోవాల్సిందేనా,

బీజేవైఎం అధ్యక్షులు వనంపల్లి శ్రావణ్ , ఈ కార్యక్రమంలో రాజేందర్, కుశలయ్య, రామోజీ,జంగయ్య, సాయినాథ్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.







# హరిజన బస్తీలో సమస్యలను పరిష్కరించాలి

**సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు, రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జాజాల రుద్ర కుమార్**

గండిపేట్, (వార్త వేదిక సూర్య) : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పల్లె చెరువు సమీపంలోని హరిజన బస్తీలో సమస్యలను సత్వరమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు, రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జాజాల రుద్ర కుమార్ సూచించారు. మంగళవారం సీనియర్ నాయకులు ఎస్ రామ్మోహన్ అధ్యక్షతన పల్లె చెరువు పక్కనే ఉన్న హరిజన బస్తీలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికంగా బస్తీలో కనీసం మౌలిక సదుపాయాల లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. రోడ్డంతా పగిలి గుంతల మయంగా మారిందని, కట్ట మైసమ్మ దేవాలయం ఆవరణలో బాత్రూంలో కూలి ఖాళీ గోడలతో నిరుపయోగంగా మారాయని వివరించారు.

దేవాలయం దగ్గర ఉన్న ప్రభుత్వ స్థలం చుట్టూ పక్కల కబ్జా చేసే విధంగా ఖాళీగా ఉందని వివరించారు. కట్ట మైసమ్మ స్థలం మొత్తం ఆ స్థలానికి కాంపౌండ్ వాల్ ను ఏర్పాటు చేయాలని, మౌలిక వస్తువులను కల్పించాలన్నారు.దీంతోపాటు పల్లె చెరువుకు సంబంధించి దట్టమైన గుర్రపు డెక్క, చొప్ప గడ్డి, చెత్తాచెదారం విపరీతంగా పెరిగి చెత్తతో నిండిపోయిందని అన్నారు. ప్రజలు పక్కనే ఉన్న కళాశాల విద్యార్థులు ఈ చెరువు గుండానే వెళ్తుంటారని, అందులో పడితే చనిపోయే ప్రమాదం ఉందన్నారు. ఆ చెరువుకు రోడ్డు పక్కన ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. వీధి దీపాలు వెలగట్లేదని వాటిని వెలిగే విధంగా సత్వరం చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో ఆందోళన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాజేంద్రనగర్ మండల కమిటీ సభ్యులు పిసికె భాస్కర్, కాలే రాజు, పార్టీ సభ్యులు ఇమ్రాన్, కిషోర్, లక్ష్మణ్, జాంగిర్, పక్కనే ఉన్న హరిజన బస్తీ కాలనీ, నాయకులు అశోక్, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ గౌడ్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# బుద్వేల్‌లో రైలును నిలపాలని రైల్వే డీజీఎంను కోరిన రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

గండిపేట్, (వార్త వేదిక సూర్య) : రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిసర ప్రాంతాలలో మహబూబ్ నగర్, కర్నూల్ జిల్లాలకు చెందిన ప్రజల సౌకర్యార్థం కర్నూల్ నుంచి నగరానికి వచ్చే రైలు బుద్వేల్ రైల్వే స్టేషన్ లో నిలిపేలా చర్యలు తీసుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి సికింద్రాబాద్ రైల్వే డిజిఎమ్ ఉదయనాథ్ కోట్లను కోరారు.

ఈ మేరకు డీజీఎంను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి స్థానికంగా ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. అనంతరం బుద్వేల్ రైల్వే స్టేషన్ లో స్టాప్ ను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్లోని నేతాజీ నగర్, శ్రీరామ్ నగర్, వెంకటేశ్వర కాలనీ, కాటేదాన్ ప్రాంతాల్లో కర్నూల్, మహబూబ్ నగర్ జిల్లాల ప్రజలు వలస వచ్చి జీవిస్తున్నారని అన్నారు. స్థానికంగా పారిశ్రామిక వాడల్లో పనిచేస్తూ జీవనాన్ని కొనసాగిస్తున్నట్లు వివరించారు. అయితే తుంగభద్ర ట్రైన్ నెంబర్ 17023 ఎస్సీ కర్నూల్ టౌన్, సికింద్రాబాద్ నుంచి కర్నూల్ వరకు ప్రయాణించే ట్రైన్ బుద్వేల్ రైల్వే స్టేషన్లో నిలపడం జరుగుతుందని అన్నారు.

కానీ రాత్రి తిరుగు ప్రయాణంలో బుద్వేల్ రైల్వే స్టేషన్లో ట్రైన్లను నిలపడం లేదని అన్నారు. నిరంతరం ఇక్కడి నుంచి ఆయా గ్రామాలకు వెళ్లే ప్రజలు ట్రైన్ వసతిని వాడుకుంటున్న క్రమంలో స్థానికంగా స్టాప్ లేకపోతే రాత్రి సమయంలో అనేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. దీంతోపాటు ఏళ్ల తరబడి ఉన్న దారిని రైల్వే అధికారులు మూసివేశారని, స్థానిక ప్రజలు రైలు ప్రయాణం చేయడానికి రైల్వే స్టేషన్ లోపలికి వెళ్లడానికి సరైన మార్గం లేదని అన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని డీజిఎంని కలిసి కోరినట్లు తెలిపారు. ఈ మేరకు డీజీఎం సానుకూలంగా స్పందించారని, సంబంధిత శాఖ అధికారులను పంపి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తోకల శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, రాకేష్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## శివ సాయి ఇంటర్నేషనల్ పాఠశాలలో భక్తి శ్రద్ధలతో వసంత పంచమి పూజలు




మొయినాబాద్, ఫిబ్రవరి 04 (వార్తా వేదిక సూర్య): మండల పరిధిలోని శ్రీ శివ సాయి ఇంటర్నేషనల్ పాఠశాలలో సకల విద్యలకు ఆది దేవత సరస్వతీ మాత జన్మదినం సందర్భంగా మాఘశుద్ధ పంచమి అయిన వసంత పంచమి పురస్కరించుకోని పూజా కార్యక్రమా లను నిర్వహించారు. గాయత్రీ యజ్ఞం నిర్వహించి అనంతరం చిన్నారులకు సామూహికంగా అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గోపాల్ రావు, సెక్రటరీ సుమలత, ప్రిన్సిపల్ కృష్ణ, అకాడమీ ఇన్చార్జ్ పల్లవి,, అనిల్, ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులు మండలంలోని వివిధ గ్రామాల నుంచి విద్యార్థులు అక్షరాభ్యాసంలో విద్యార్థులకు అక్షరభ్యాసం చేయించుకున్నారు.

## బీజేఎంసీలో పారిశుద్ధ్య నిర్వాహణకు కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర

గండిపేట్, (వార్త వేదిక సూర్య): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ప్రజలు పారిశుద్ధ్య నిర్వాహణకు సహకరించాలని కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అన్నారు. మంగళవారం కార్పోరేషన్ పారిశుద్ధ్య పనులను కార్పోరేషన్ కమిషనర్ పరిశీలించారు. కార్పోరేషన్ పరిధిలోని 9 వ డివిజన్ లోని సాయిబాబా నగర్ లో, 10వ డివిజన్ లోని భారత్ నగర్ లో, 8వ డివిజన్ లోని వ్యాలీ వ్యూ ఎంక్లైవ్ లో ప్రధాన రహదారిపై స్వీపింగ్






పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర మాట్లాడుతూ.. ప్రజలు కార్పోరేషన్ పరిధిలో చెత్త చెదారాలను రోడ్లపై వేయవద్దని, మున్సిపల్ సిబ్బందికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు సురేష్, రాము పాల్గొన్నారు.

## ఆర్టిస్ట్ అసోసియేషన్ తెలుగు టెలివిజన్ ఎన్నికల్లో ఈసీ మెంబెర్‌గా లక్ష్మిశ్రీ ఎంపిక కావడం సంతోషకరం

**- ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్**

గండిపేట్, ఫిబ్రవరి 04 (వార్తా వేదిక సూర్య): మణికొండ మున్సిపాలిటీ నుంచి నార్సింగ్ మార్కెట్ డైరెక్టర్గా ఎన్నికైన లక్ష్మి శ్రీ మరొకసారి టీవీ ఇండస్ట్రీలో అవకాశం దక్కడం సంతోషంగా ఉందని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్‌గౌడ్ అన్నారు. లక్ష్మి శ్రీ ఆర్టిస్ట్ అసోసియేషన్ తెలుగు టెలివిజన్ ఎన్నికల్లో ఈసీ మెంబెర్ గా ఎంపిక అయ్యారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శాలువాతో సత్కరించారు.



మణికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, గుడ్డి మల్కాపూర్ మార్కెట్ చైర్మన్ మల్లేష్, మాజీ కార్పొరేటర్ సాగర్ గౌడ్, మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షులు జితేందర్,అఖిల్, ఇంకా కొంతమంది నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

మార్కెట్ డైరెక్టర్‌గా పదవి రావడానికి టీవీ ఆర్టిస్ట్ అసోసియేషన్‌లో పదవి రావడానికి పెద్దలు ప్రకాష్ గౌడ్, రామకృష్ణారెడ్డి, తలారి మల్లేష్, సహకారమేనని లక్ష్మి శ్రీ కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్రంలో ఉన్న జనాభా ధమాషా ప్రకారం బీసీలకు 60% రిజర్వేషన్లు కల్పించాలి

### బీసీ రిజర్వేషన్ల ను రాష్ట్ర ప్రభుత్వం తగ్గింపుపై మోత్కూరులో బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిరసన

**మోత్కూరు, ఫిబ్రవరి 04 (వార్త వేదిక సూర్య):** రాష్ట్రంలో ఉన్న జనాభా దామాషా ప్రకారం బీసీలకు 60% కల్పించాలని బీసీ విద్యార్థి యువజన సంఘం జాతీయ అధ్యక్షులు గడ్డం నర్సింహ్మా , బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 52% ఉన్న బీసీలను నుంచి 46% వరకు తగ్గింపు రాష్ట్ర ప్రభుత్వం చేయడాన్ని నిరసిస్తూ బీసీ విద్యార్థి ,యువజన సంఘం , బీసీ రిజర్వేషన్ సాధన సమితి సంఘాల ఆధ్వర్యంలో మోత్కూరులో మహాత్మ జ్యోతిరావు చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నర్సింహ్మా శ్రీనివాస్ గౌడ్‌లు మాట్లాడుతూ గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం 2014 సం.. లో సమగ్ర కుటుంబ సర్వే 52% బీసీలు ఉన్నట్లు తేల్చితే నేడు కాంగ్రెస్



ప్రభుత్వం 2025 సం.. లో (11 ఏళ్ల తర్వాత) బీసీలను 46% ఉన్నట్లు కులగణన సర్వే లో వెల్లడైనట్లు మంత్రి వర్గ ఉపసంఘం తెలియపర్చడం ఇది బీసీలను అవమాన పర్చడమేనని అన్నారు. ఎన్నిక సమయంలోఅన్ని రాజకీయ పార్టీలు బీసీలకు అనేక హామీలు ఇస్తూనే తప్పా అమలు చేయడంలో పూర్తిగా విపమైయ్యాయని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల మేమే ఊతం ఇస్తున్నట్లు గొప్పలు చెబుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం నేడు గతానికి కంటే 6% తగ్గింపు చేయడమే కాకుండా అగ్రకులాలకు మరో 7% పెంచడంలో అంత్యర్యంమేమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల తగ్గింపును చూస్తే ఇటీవల చేసిన కులగణన పారదర్శకంగా జరగనట్లే స్పష్టంగా కనిపిస్తుందన్నారు. రాష్ట్రంలో మళ్ళీ కులగణన" చేసి పూర్తి స్థాయిలో బీసీలకు న్యాయబద్ధ వాటా తేల్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు కలిమెల నర్సయ్య, ఎడ్ల శ్రీను, దామరోజు సత్యనారాయణ, పులకరవు మల్లేశం, గొలుసుల యాదగిరి, బోయిని ఉప్పలయ్య వేముల నర్సయ్య , పసునూరి యాదయ్య, కోమటి లక్ష్మణ్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఛలో సెక్రటేరియట్ కార్యాలయం, మంత్రుల ఇళ్ల ముట్టడి

### సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య



**మోత్కూరు, ఫిబ్రవరి 04 (వార్త వేదిక సూర్య):** పెండింగ్‌లో ఉన్న మాజీ సర్పంచుల బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం నాడు చలో సెక్రటేరియట్, రాష్ట్ర మంత్రుల ఇళ్ల ముందు ధర్నాలు నిర్వహిస్తామని సర్పంచుల ఫోరమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య తెలిపారు.

మంగళవారం నాడు ఆయన విలేఖరులతో మాట్లాడుతూ సర్పం చుల పదవీకాలం పూర్తి అయ్యి ఏడాది దాటినా నేటికీ సర్పంచుల చేసిన అభివృద్ధి చేసిన పెండింగ్ బిల్లుల విషయంలో ప్రభుత్వం పట్టించుకోక పోవడం దురదృష్ట కరమని అన్నారు.

ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు త్వరలోనే చెల్లిస్తామని పంచాయతీరాజ్ మంత్రి సీతక్క ప్రభుత్వం నుంచి ప్రకటన చేసిన కానీ నేటి వరకు ఏ ఒక్క గ్రామపంచాయతీ కి పెండింగ్ లో ఉన్న బిల్లులు రాలేదన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలలో సర్పంచులు లేక ఇంచార్జ్ సర్పంచులుగా ఉన్న అధికారులు పంచాయతీ కార్యదర్శులు అయోమయానికి గురవుతూ గ్రామ అవసరాలు తీర్చలేక ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించకుండా ఫిబ్రవరిలోనే పంచాయితీ ఎన్నికలు అంటూ ప్రభుత్వం ప్రకటించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని నాటి ప్రతిపక్ష నేత, రేవంత్ రెడ్డి అనేక సభలలో చెప్పి..నేడు అధికారం లోకి రావడమే తానే ముఖ్యమంత్రి గా ఉండి పెండింగ్ లో ఉన్న బిల్లులు విడుదల చేయడం లో జాప్యం ఏమిటో చెప్పాలన్నారు.

రాష్ట్రంలో అన్ని గ్రామాలలో అభివృద్ధి పనులు చేసి ఎంబి రికార్డులతో పూర్తి చేసుకుని ప్రభుత్వం వద్ద సిద్ధంగా ఉన్నాయని బకాయి నిధులు 1200 కోట్లు ఉంటుందని ప్రభుత్వం అధికారులతో అధికారికంగా నివేదిక తీసుకొని నేటి వరకు పెండింగ్ బిల్లులు మంజూరు చేయక పోవడంతో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నిరసనగా బుధవారం నాడు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల మాజీ సర్పంచులు చలో సెక్రటే రియట్ ముట్టడి, మంత్రుల ఇళ్ల ముట్టడి కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# వైభవంగా శ్రీ భావనా ఋషి భద్రావతి కల్యాణం

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 04 (వార్త వేదిక సూర్య):** పట్టణ కేంద్రంలోని మార్కండేశ్వరస్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం భావన రుషి బద్రావతి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఉత్సవ మూర్తులకు పట్టు వస్త్రాలను అలంకరించి పద్మ బ్రాహ్మణలచే శాస్త్రోక్తంగా స్వామివారి కళ్యాణం కన్నుల పండువగ నిర్వహించారు. కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు ఆలయంలో లక్ష గాయత్రి మహా యజ్ఞం, భ్రమరాంబ దేవి సహస్ర నామ కుంకుమార్చన, శివ పంచాయతన యజ్ఞం , భద్రావతి భావనా ఋషి శతనామావళి ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. సాంస్కృతిక కార్యక్రమంలో బడుగు నికిత చేసిన శాస్త్రీయ నృత్యం అందర్నీ అలరించింది. కాలికి గజ్జె కట్టి నటరాజ స్వామి లా నృత్యం చేసింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సీత సత్యనారాయణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవ కుమార్ , నాయకులు సురపల్లి రమేష్ , బడుగు చండీకేశ్వర్, ధర్మకర్తల మండల ఉపాధ్యక్షులు భారత ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి అంకం యాదగిరి, సహాయ కార్యదర్శి గుర్రం కృష్ణ, కోశాధికారి ఇంజమూరి యాదగిరి, ధర్మకర్తలు చిక్క వెంకటేశం, వనం కృష్ణ,జిట్ట





చంద్రమౌళి, మెరుగు య తినందం, నక్క రామచంద్రం, ఆటిపాముల నాగేష్ , పెండం పాండు, బడుగు బా లమని, గుండు జయలక్ష్మి, దును క పద్మావతి , పొట్ట బత్తిని శిరీష, పురోహితులు రుద్ర పాండురంగం శాస్త్రి , ప్రసాద్ పంతులు , దోర్నాల కృష్ణమూర్తి పంతులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# లక్షల డప్పులు వేల గొంతులు సంస్కృత కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**ఆత్మకూర్ (ఏం),ఫిబ్రవరి 04 (వార్త వేదిక సూర్య):** ఈనెల 7న జరిగే లక్షల డబ్బులు వేల గొంతుల సాంస్కృతిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మేడి పాపన్న పిలుపుమేరకు ఆత్మకూరు ఎం మండల కేంద్రంలో మండల ప్రధాన కార్యదర్శి కదిరే నవీన్ ఆధ్వర్యంలో



డప్పుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జి కూరేళ్ల రమేష్ మాదిగ మరియు జిల్లా అధ్యక్షులు బూసి మహేష్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని హైదరాబాదులో జరిగే లక్షల డబ్బులు వేల గొంతుల సాంస్కృతిక కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి బోట్ల శ్రీను, రాష్ట్ర కార్యదర్శి బైరపాక నాగరాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంఘ్ స్వామి,ఎంఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జి కొంపెల్లి వెంకట్, ఎమ్మార్పీఎస్ "సీనియర్ నాయకులు కొంగరి రామచంద్రు, వస్తుపుల స్వామి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, మధు, కానుకుంట స్వామి, ఉప్పల మహేష్, గడ్డం నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 04 (వార్త వేదిక సూర్య):** సైబర్ నేరాల పట్ల ప్రజలు వ్యాపారులు అప్రమత్తంగా ఉండాలని మైక్రో స్మాల్ మీడియా ఎంటర్ప్రైజెస్ (ఎం ఎస్ ఎం ఈ )క్లస్టర్ డిస్టిక్ ట్రైనర్ సీత లక్ష్మణ్ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో మైక్రో స్మాల్ మీడియా ఎంటర్ప్రైజెస్ ( ఎం ఎస్ ఎం ఈ ) ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ పై వర్క్ షాప్ బారిన పడవద్దని సూచించారు. ఆన్లైన్ మోసాలు పట్ల జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆధునిక యుగంలో ఇంటర్నెట్ వ్యవస్థ పై ప్రతి ఒక్కరు ఆధారపడాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. కొంతమంది స్వార్థ ప్రయోజనాల కోసం అమాయక ప్రజలను సైబర్ మోసా లకు గురిచేసి పబ్బం గ డు పు కుంటున్నారని, సైబర్ మోసాలను ఎదుర్కొనేందుకు




కార్యక్రమం నిర్వహించారు. సైబర్‌నేరాలపట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులకు బ్యాంకు ఖాతా ఏటీఎం కార్డు ఓటిపి వివరాలు తెలుపద్దని సూచించారు. మెసేజ్‌లో వచ్చే బ్లూ లింకులను అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని పేర్కొన్నారు. వ్యక్తిగత ఫోటోలను వాట్సప్ డీపీలుగా పెట్టు కోవద్దని పేర్కొన్నారు. 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని కోరారు. వ్యాపారస్తులు ప్రజలు సైబర్ మోసాల ఎం.ఎస్.ఎం.ఈ సంస్థ అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సూక్ష్మ చిన్న వ్యాపారాలు లాభాపేక్ష లేని సంస్థలు సామాజిక సంస్థలను ఇంటర్నెట్ ను సురక్షితంగా నావిగేట్ చేయడానికి నైపుణ్యాలను సమకూర్చడం చేస్తుందని అన్నారు. జిల్లా ట్రైనింగ్ ఆఫీసర్ సీత లక్ష్మణ్ , సాగర్, హస్తకళ వీవర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ అధ్యక్షులు చిక్క కృష్ణ, ప్రధాన కార్యదర్శి గంజి బసవలింగం, బిజెపి పట్టణ అధ్యక్షులు దబ్బికార్ సాహేష్ కుమార్, వ్యాపారులు కార్మికులు పాల్గొన్నారు.

# దాతల సహకారంతో ఉన్నతంగా ఎదగాలి

**వలిగొండ ఫిబ్రవరి 4 (వార్తా వేదిక సూర్య):** పాఠశాల విద్యార్థులకు దాతలు అందిస్తున్న సహకారంతో ఉన్నతంగా ఎదగాలని మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్ అన్నారు. మంగళవారం వలిగొండ పట్టణ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో పాఠశాల అభివృద్ధిలో సమాజ సేవకులు అనే కార్యక్రమంలో భాగంగా పాఠశాల పూర్వ విద్యార్థి రావుల నేత్ర పాఠశాల విద్యార్థులకు వైట్ స్పోర్ట్స్ దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తను చదివిన పాఠశాల విద్యార్థుల అభివృద్ధి కోసం ముందుకు వచ్చి సహకరించిన రావుల నేత్ర ను ఆయన అభినందించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆల కుంట్ల శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ గోవిందమ్మ, ఉపాధ్యాయులు జిలాని, మునుగపాటి వరమ్మ, మామిడి కవిత, ప్రశాంతి, ఉష్యశ్రీ, కనకమ్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.









# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**వలిగొండ ఫిబ్రవరి 4 (వార్తావేదిక సూర్య):** మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో గల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 19990-91 సంవత్సరపు 10వ తరగతి పూర్వ విద్యార్థులు పాఠశాలలో మంగళవారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అలనాటి చిలిపి చేష్టలను, మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పాఠశాలలో రోజంతా ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా ఆనాటి ఉపాధ్యాయులైన శ్రీనివాసా చారి, సత్తయ్య, యాదగిరి, సోమయ్య, ధర్మయ్య, కృష్ణారెడ్డి, మల్లయ్య లను శాలువాతో, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మమతా, పద్మ, లావణ్య, సంధ్య, సువర్ణ, రేఖ, శ్రీలత, శ్రీవాణి, పార్వతమ్మ, భాగ్య, రామాచారి, రవి, అనిల్, యాదయ్య, విశ్వనాథం, వెంకటేశం, మహేందర్, కిషన్, పూర్ణాచారి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి

**వలిగొండ ఫిబ్రవరి 4 (వార్తావేదిక సూర్య):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో నిర్వహించిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల హామీలను విస్మరించయని, ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఉపాధి




కల్పన, విద్య, వైద్య రంగాల ప్రతిపాదనే లేదని, కేంద్ర ప్రభుత్వం 10 ఏళ్లుగా ఉద్యోగాల ప్రస్తావనే లేదని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుపర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, సలిగంజి వీరాస్వామి, ఎల్లంకి మహేష్, పెరబోయిన మహేందర్, ఎండి నయీమ్, సుద్దాల సాయి కుమార్, మొగుళ్ళ శేఖర్ రెడ్డి, తోటకూర శేఖర్, బత్తిని నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన మణికంఠ ఫౌండేషన్ చైర్మన్ రణమల్ల శ్రీనివాస్ రెడ్డి

**గుండాల, ఫిబ్రవరి 04 (వార్త వేదిక సూర్య):** గుండాల మండల కేంద్రంలో చార్మినార్ ఎక్స్ ప్రెస్ తెలుగు దినపత్రిక నూతన క్యాలెండర్ మణికంఠ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ రణమల్ల శ్రీనివాస్ రెడ్డి గుండాల స్థానిక ఎస్సై జి సైదులు చేతుల మీదగా ఆవిష్కరించారు ఫౌండేషన్ చైర్మన్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి సమయం ఎంతో విలువైందని అవి తెలుసుకోవడానికి సంబంధించిన దినపత్రికల క్యాలెండర్లు ప్రజలకు అందుబాటులో ఉన్నట్లయితే మంచి చెడు అర్థం చేసుకుంటారని అన్నారు. చార్మినార్ ఎక్స్ ప్రెస్ పత్రిక ఈమధ్య గ్రామీణ ప్రాంత సమస్యల వెలికితీయడంలో ముందంజలో ఉందని ఇలాంటి పత్రిక ద్వారా ఎన్నో సమస్య లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినట్లయితే ఎంతో కొంత మేలు జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో గుండాల మండల ప్రెస్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆవుల సురేందర్ చార్మినార్ ఎక్స్ ప్రెస్ గుడాల మండల రిపోర్టర్ బందెల సోమనర్సయ్య సత్య టీవీ రిపోర్టర్ చిలుకూరి మోహన్ జనత టీవీ రిపోర్టర్ సూరారపు నరేష్ తదితరులు పాల్గొన్నారు.






# రాష్ట్ర విద్యాశాఖ కమీషనర్‌ను కలిసిన శ్రీకాంత్ గౌడ్

**మోత్కూరు. ఫిబ్రవరి 04 (వార్త వేదిక సూర్య):** రాష్ట్ర విద్యాశాఖ కమీషనర్ (ప్రాజెక్టు డైరెక్టర్ సమగ్ర శిక్షణ ) వి.నర్సింహ్మా రెడ్డి ని మంగళవారం నాడు హైదరాబాద్ లోని ఆయన నివాసంలో తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొల్కపురి శ్రీకాంత్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మోత్కూరులో మాట్లాడుతూ విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.








## గోపరాజుపల్లి నుండి దుప్పెల్లి వరకు
# బీటి రోడ్డు నిర్మించాలి

వలిగొండ, ఫిబ్రవరి 4 (వార్తావేదిక సూర్య):
మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామం నుండి దుప్పెల్లి గ్రామం వరకు కిలోమీటర్ మట్టి రోడ్డును బీటీ రోడ్డుగా నిర్మాణం చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో గోపరాజుపల్లి గ్రామం నుండి దుప్పల్లి కి వెళ్లే మట్టిరోడ్డు పై నిరసన వ్యక్తం చేస్తూ ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోపరాజుపల్లి గ్రామం నుండి దుప్పల్లి కి వెళ్లడానికి కిలోమీటర్ వరకు మట్టి రోడ్డు తో ఇరు గ్రామాల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే భువనగిరి, ఆలేరు ఎమ్మెల్యేలు దృష్టి సారించి నూతన బీటి రోడ్డును వెంటనే నిర్మాణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. గోపరాజుపల్లి, దుప్పల్లి గ్రామాలు రెండు నియోజక వర్గంలోకి రావడం వల్ల గ్రామం లోని సమస్యలు పరిష్కారం కావడం లేదని, సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని కోరారు. అదేవిధంగా రాఘవపురం, పాలడుగు ఎక్స్ రోడ్ నుంచి దుప్పల్లి వరకు గల మూడు కిలోమీటర్ల బీటీ రోడ్డు పూర్తిగా గుంతలమయమై ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే బీటీ రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో గోపరాజుపల్లి చిత్తాపురం, దుప్పల్లి సిపిఎం నాయకులు ఏనుగుల నరసింహ, ఏటెల్లి నరసింహ, కందుల బిక్షం, రుద్రపల్లి లింగయ్య, సలిగంజి నరసింహ, బాలగోని రాజు, భూపతి రాములు, రుద్రపల్లి రామలింగం, కందుల మత్స్యగిరి, చంద్రయ్యతదితరులు పాల్గొన్నారు.

## పాలడుగులో అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలి

**- సీపీఎం డిమాండ్**


మోత్కూరు ఫిబ్రవరి 04( వార్త వేదిక సూర్య):
మోత్కూరు మండలం పాలడుగు గ్రామం నుంచి వెళ్తున్న జాతీయ రహదారి"పై అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ సిపిఎం పార్టీ పాలడుగు గ్రామ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఆ పార్టీ తహశీల్దార్ డిరాంప్రసాద్‌కు మంగళ



వారం నాడు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు మాట్లాడుతూ. వలిగొండ- తొర్రూరు రోడ్డు జాతీయ రహదారి కావడంతో వాహనాల రద్దీ విపరీతంగా ఉంటుందని, రోడ్డు దాటే క్రమంలో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. పాఠశాల వెళ్లే విద్యార్థులు వెళ్ళాలన్నా, మహిళలు మంచినీటి కోసం వెళ్లాలన్నా, ఇబ్బందులు పడుతున్నారన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. దాదాపు అరకిలో మీటర్ దూరం వెళ్లి రోడ్డు దాట వల్సిన పరిస్థితి ఏర్పడిందని ..అయినప్పటికి ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పాలడుగు గ్రామ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, సహాయ కార్యదర్శి కొంపల్లి గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిరిపురంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

రామన్నపేట,ఫిబ్రవరి 04 (వార్త వేదిక సూర్య):
రామన్నపేట మండలం లోని సిరిపురం గ్రామంలో శ్రీ భక్త మార్కండేయ స్వామి కళ్యాణోత్సవం ప్రధమ వార్షికోత్సవంలో మంగళవారం మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, పద్మశాలి ఆరాధ్య దైవమైన శ్రీ భక్త మార్కండేయ స్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా



పద్మశాలి సంఘం వారు పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతూ శాలువతో సత్కరించి స్వాగతం పలికారు .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం ,మాజీ ఎంపీపీ నీల దయాకర్ ,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లు బందెల రాములు, కంభంపాటి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, పున్న వెంకటేశం, జిల్లా నాయకులు ఎస్కే చాంద్, గ్రామ శాఖ అధ్యక్షుడు బండ శ్రీనివాసరెడ్డి, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, నాయకులు మిరియాల మల్లేశం, అప్పం శ్రీరాములు, కడారి శివ, నల్ల సైదులు, కూనూరు మహేష్, శ్రవణ్, చిరు ,మధు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఓ మాదిగ గొంతెత్తి డప్పు మోగించు..

**- ఓ మాదిగ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం లక్ష డప్పుల, వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.**

**మాదిగ జర్నలిస్టుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు జీడిమెట్ల రవీందర్**

నారాయణపురం ఫిబ్రవరి 04(వార్త వేదిక సూర్య):
యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఫిబ్రవరి 7న తలపెట్టిన లక్ష డప్పుల,వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు అందుకొని, మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో గోడపత్రికలను ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎంజెఎఫ్ నాయకులు, ఆవిష్కరించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా మాదిగ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు జీడిమెట్ల రవీందర్ మాట్లాడుతూ షెడ్యూల్ కులాల వర్గీకరణ లక్ష్యసాధన కోసం జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా,ప్రతి మాదిగ బిడ్డ గొంతెత్తి



డప్పు మోగిస్తూ ముందు ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం జె ఎఫ్ మండల అధ్యక్షుడు చింత కింది సుధాకర్, ప్రధాన కార్యదర్శి సిరిపంగి బాలరాజు, ఎం జె ఎఫ్ జిల్లా నాయకులు కలకొండ సంజీవ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు ముత్యాల చంద్రకాంత్, వలిగొండ యాదయ్య, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ రేవనపల్లి బుగ్గ రాములు, వడ్డేపల్లి వంశీ, చెరుకుపల్లి కృష్ణ, జనగాం కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణపై శిక్షణ కార్యక్రమం

**ఈనెల 10న జాతీయ నులిపురుగుల దినోత్సవం : డాక్టర్ కట్ట విజయ్**

మోటకొండూరు/వార్తా వేధిక సూర్య:
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నులిపురుగుల నివారణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ కట్ట విజయ్ పాల్గొని మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందికి,ఆశాలకు నులిపురు గుల నివారణపై అవగాహన కల్పించి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 10న జాతీయ నులిపురుగుల దినోత్సవం నిర్వహిస్తున్నామని, అందుకుగాను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అన్ని అంగన్వాడి



కేంద్రాలలో ప్రైవేటు ప్రభుత్వ స్కూళ్లలో కళాశాలలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆశాలు అంగన్వాడి టీచర్లు అన్ని స్కూళ్ల టీచర్లు సహకారంతో ప్రతి ఒక్క పిల్లవానికి ఒకటి నుండి రెండు సంవత్సరాల పిల్లలకు సగం మాత్ర చెంచాలో పొడిచేసి నీళ్లలో కలిపి త్రాగిస్తారని, రెండు నుండి మూడు సంవత్సరాల లోపు పిల్లలకు పూర్తి మాత్రనీ చెంచాల లో పొడిచేసి నీళ్లలో కలిపి తాగిస్తారని అన్నారు. మూడు నుండి 19 సంవత్సరాల పిల్లలకు మాత్ర నమలి చప్పరించిన తర్వాత నీరు త్రాగలని సూచించారు. ఆరోజు మాత్రలు తీసుకొని పిల్లలకు 15 ఫిబ్రవరి 2025న మాప్ అఫ్ రౌండ్‌లో అందజేస్తామని తెలిపారు. ఈ మాత్రలు ఇంటి వద్ద వైద్యుల సహాయం లేకుండా వేసుకోకూడదు అని, ఖాళీ కడుపున ఉన్నవారికి ఇవ్వొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆర్యే, హారిక ఎంఎ హెచ్ పి పార్వతమ్మ , హెచ్ ఇ ఓ నరసింహ సూపర్వైజర్స్ సుగుణ, అంజుమ్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ పూర్వపు రాష్ట్ర కార్యదర్శి పన్నాల గోపాల్ రెడ్డిని
# ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిపించండి

యాదాద్రి భువనగిరి బ్యూరో,ఫిబ్రవరి 4 (వార్తావేదిక సూర్య):
నాణ్యమైన ఉచిత విద్య అందించుటకు ప్రభుత్వ పాఠశాలలను దశలవారీగా సెమి రెసిడెన్షియల్ స్కూల్‌గా మార్చి ప్రభుత్వ పాఠశాలల విద్యను బలోపేతం చేయాలని ప్రధాన ఉద్దేశంతో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలో పాల్గొంటున్నాం. ఒకటే పడి ఉండాలి. భువనగిరిలో ప్రచారంలో భాగంగా ఉపాధ్యాయ ఓట్లను కలిసి మాట్లాడినారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ 317 జీవో వలన ఉపాధ్యాయ, ఉద్యోగులను స్థానిక జిల్లాల నుండి స్థానికేతర ప్రాంతాలకు బదిలీ చేసినప్పటికీ ఎవరు పట్టించుకోలేదు దీని మూలంగా దాదాపు 20 మంది ఉపాధ్యాయులు హార్ట్ ఎటాక్ వచ్చి చనిపోయిన విషయం తెలిసినదే, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు గానీ, ఉపాధ్యాయ సంఘాలు గాని ఉపాధ్యాయ విద్యా సంక్షేమానికి పాటు పడకపోవడం మూలంగా విద్యార్థి దశ నుండి ఉద్యమాలలో పాల్గొన్నాను ఉపాధ్యాయుడిగా ఏపీటీఎఫ్, టిపిటిఎఫ్ జిల్లా స్థాయి నుండి రాష్ట్ర కార్యదర్శిగా కూడా పని చేసినాను పదవి విరమణ పొందినప్పటికీ ఉపాధ్యాయ ఉద్యమాలలో చురుకుగా పాల్గొంటు న్నాను అందుకే టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలో పోటీ చేయాలని అధ్యాపక, ఉపాధ్యాయ, తెలంగాణ ఉద్యమకారుల మద్దతో పోటీ చేస్తున్నాను. ఐదు సంవత్సరాలు పనిచేసిన ప్రజా ప్రతినిధులకు ఎమ్మెల్యే, ఎంపీలకు పెన్షన్ మంజూరు చేస్తున్నప్పటికీ 30 సంవత్సరాలకు పైగా ప్రజలకు సేవ చేస్తున్న ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వకపోవడం చాలా విచారకరం సి పి ఎస్ విధానం రద్దుచేసి



పాత పెన్షన్ కొనసాగించాలి. మధ్యాహ్న భోజనం వలన ప్రధానోపాధ్యాయులు బోధనకు దూరమవుతున్నారు వారికి అకాడమిక్ పని మాత్రమే ఉండాలి, మధ్యాహ్నం భోజనానికి ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలి. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు వేతనాలు ఒకటో తేదీ కాకుండా 17 – 20 తేదీలలో వేతనాలు చెల్లిస్తున్నారు . జీరో వన్ జీరో పద్దు పై మొదటి తేదీన వేతనాలు చెల్లించాలని , మోడల్ స్కూళ్లలో, గురుకుల పాఠశాలలో వంట పని వలన బోధనకు ఉపాధ్యాయులు దూరమవుతున్నారు అందుకే వెంటనే వార్డెన్ పోస్టును మంజూరు చేయాలి ,పని చేసే సిబ్బంది అందరికీ హెల్త్ కార్డు మంజూరు కి కృషి చేస్తాను, ఎయిడెడ్, గురుకుల, కేజీబీవీ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయు లందరికీ జీరో వన్ జీరో పద్దు ద్వారా వేతనాలు చెల్లింపు జరగాలి సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలి ప్రతి ఒక్కరికి హెల్త్ కార్డులు మంజూరు చేయాలి. విద్యావ్యవస్థను పూర్తిగా ఒకే బోర్డు క్రిందికి తీసుకురావాలి. గత సంవత్సరం నుండి పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులను క్లియర్ చేయాలని , ఈ – కుబేర్ వ్యవస్థను రద్దు చేస్తూ ట్రెజరీ డిపార్ట్మెంట్ ద్వారా బిల్లులను క్లియర్ చేసే పాత విధానాన్ని పునరుద్ధరించి, ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ల సాధనకు అన్ని సంఘాలతో కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పరిష్కారము నకు కృషి చేస్తాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా జేఏసీ చైర్మన్ డాక్టర్ తోట నరసింహాచారి మాట్లాడుతూ ఆచార్య, అధ్యాపక, ప్రోగ్రెస్ యు, డెమొక్రటిక్ ఉపాధ్యాయులు, తెలంగాణ ఉద్యమకారులు బలపరిచిన ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడు పన్నాల గోపాల్ రెడ్డి సార్‌ని ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వీర నాయక్, సాగర్, జగన్నాథం, వినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు ముందు ప్రకటించిన మైనార్టీ డిక్లరేషన్ ఎటుపోయింది

**- ఎండి జహంగీర్ ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు**

యాదాద్రి భువనగిరి బ్యూరో,ఫిబ్రవరి 4 (వార్తావేదిక సూర్య):
మంగళవారం రోజున భువనగిరి సుందరయ్య భవనంలో ఆవాజ్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గత సాధారణ ఎన్నికలకు ముందు ముస్లిం మైనార్టీలకు కాంగ్రెస్ ప్రకటించిన మైనార్టీ డిక్లరేషన్ వక్ఫ్ భూముల పరిరక్షణ మైనార్టీల సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం ఆవాస్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్ అధ్యక్షతన జరిగింది.

ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరైన ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి జహంగీర్ గారు మాట్లాడుతూ గత సాధన ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అప్పటి పిసిసి అధ్యక్షులు తెలంగాణలోని ముస్లిం మైనార్టీలకు ఎంతో గొప్పగా మైనార్టీ డిక్లరేషన్ ప్రకటించారని మైనార్టీ డిక్లరేషన్ నమ్మి ముస్లింలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేశారని ఆయన అన్నారు గద్దెనెక్కి సంవత్సరం గడిచినప్పటికీ మైనార్టీ డిక్లరేషన్ అమలు కలగా మిగిలిపోయిందని సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని మర్చిపోయారని అన్నారు. మైనార్టీలు ఆర్థికంగా ఎంతో వెనుకబడి ఉన్నారని గతంలో సచార్ కమిటీ నివేదిక కెసిఆర్ ప్రభుత్వంలో నియమించిన సుధీర్ కమిటీ నివేదికలు మైనార్టీలో స్థితిగతులు ఎంత అధ్వానంగా ఉన్నాయో ప్రభుత్వాలకు చెప్పినప్పటికీ ప్రభుత్వాలు ఈ విషయాన్ని మరుగున పరుస్తున్న అని అన్నారు మైనార్టీ డిక్లరేషన్ లో రిజర్వేషన్లు పెంచుతామని మైనార్టీ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని స్వయం సహాయక స్కీములు ఏర్పాటు చేస్తామని బడ్జెట్లో అధిక నిధులు కేటాయిస్తామని మైనార్టీలు విద్యాపరంగా అభివృద్ధి చెందే విధంగా చర్యలు తీసుకుంటామని షాదీ ముబారక్ మైనార్టీ కార్పొరేషన్ రుణ




సహాయం ఇతర అనేక విధాలుగా మైనార్టీలను నమ్మించి అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ 15 నెలలు అధికారం వెలగబెట్టిన తర్వాత కూడా ఎలాంటి చర్యలు తీసుకుపోవడం లో మైనార్టీల అభివృద్ధిపై వారికి ఏ పాటి చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని ఆయన ఎద్దేవా చేశారు

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం సైతం 50 లక్షల కోట్ల బడ్జెట్లో మైనార్టీలకు 3000 కేట్లు కేటాయించడం తో మైనార్టీలపై బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఉన్న కసి తీర్చుకున్నారని అన్నారు దేశ లో మైనారిటీల జనాభా ప్రకారం కేటాయింపులు చూస్తే ఈ బడ్జెట్లో పాయింట్ .006 ఉందని దేశంలో 15% ఉన్న ప్రజలు దీనవస్థలను నెట్టివేస్తే దేశం ఎలా అభివృద్ధి చెందుతుందని "దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్" అని గురజాడ సూక్తిని గుర్తు చేశారు. ఈ రౌండటబుల్ సమావేశానికి వ్యవసాయకర్మికసంఘం రాష్ట్ర నాయకులు కొండమడుగు నరసింహ ఐద్వా నాయకురాలు బట్టుపల్లి అనురాధ citu నాయకులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ వెంటనే మైనార్టీ డిక్లరేషన్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవిషత్‌లో మైనార్టీల హక్కుల కోసం జరిగే పోరాటాలలో కలసి ఉద్యమిస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమం లో తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు బట్టు రామచందర్ మైనార్టీ నాయకులు ఎగ్బాల్ చౌదరి ఆవాజ్ జిల్లా నాయకులు ఎస్కే లతీఫ్ మహమ్మద్ అక్మల్ డాక్టర్ షేక్ హమీద్ పాషా తురక కాశీల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇమాంపాషా తురక కాశీల సంఘం జిల్లా నాయకులు ఎండి యాకూబ్ అలీ షేక్ ఖాసిం ముక్తార్ హుస్సేన్ ఎండి జహీర్ ఎండి సలీం గొర్రెల మేకలు పెంపక సంఘం జిల్లా నాయకులు దయ్యాల నరసింహ ఎండి అమీర్ ప్రజా ఫ్రంట్ నాయకులు మహేష్ యాదయ్య నరసింహ ఆవాజ్ పట్టణ నాయకులు మొహమ్మద్ సాజిద్ మహమ్మద్ రియాజ్ మొహమ్మద్ సోహెల్ తదితరులు పాల్గొన్నారు

# లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

యాదాద్రి భువనగిరి బ్యూరో, (వార్తావేదిక సూర్య): ఏబిసిడి వర్గీకరణ లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ గారి ఇచ్చినటువంటి పిలుపుమేరకు ఏడవ తారీఖున హైదరాబాదులో జరిగేటువంటి లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంగళవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆలేరు నియోజకవర్గం ఇంచార్జ్ బొట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున డబ్బులు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బూసి మహేష్, ఇన్చార్జి కూరెళ్ళ రమేష్, నాయకులు బైరిపాక నాగరాజు మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు సంగి స్వామి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వంగపల్లి చిరంజీవి, సీనియర్ నాయకులు బొట్ల నరసింహ, బొట్ల మంగపతి, మండల ప్రధాన కార్యదర్శి బొట్ల పరమేష్, కొల్లూరు మధు, వంగపల్లి మల్లేష్ పాల్గొన్నారు.






## మాల మహానాడు వర్కింగ్ కన్వీనర్‌గా మేకల కృష్ణయ్య



నల్లగొండ, ఫిబ్రవరి 4. (వార్త వేదిక సూర్య): మాల మానాడు సంక్షేమ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు రేకల సైదులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గ్రామం కేశరాజు పల్లి మండలం తిప్పర్తి జిల్లా నల్గొండ కు చెందిన శ్రీ మేకల కృష్ణయ్య ని మాల మహానాడు సంక్షేమ సంఘం వర్కింగ్ కన్వీనర్ గా నియమిస్తూ స్థానిక నల్లగొండ జడ్పీ గెస్ట్ హౌస్ లో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మేకల కృష్ణయ్య మాట్లాడుతూ మాలల సంక్షేమం కోసం నా వంతు కృషి చేస్తానని అదేవిధంగా సంఘానికి సేవ చేస్తూ సంఘాన్ని బలపేతం చేస్తూ మాల మాల బంధువులకు సహకరిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సైదులు, శంకర్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనర్సింహ స్వామి అనుగ్రహం పొందాలి

**ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత**

**ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలి**

**దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

దేవరకొండ ఫిబ్రవరి 4 న్యూస్ (వార్త వేదిక సూర్య): ప్రతి ఒక్కరు లక్ష్మీనర్సింహ స్వామి అనుగ్రహం పొందాలి అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం పిఏపల్లి మండలం మేడారం గ్రామంలో జాతర సందర్భంగా శ్రీ లక్ష్మీనర్సింహ స్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన




మాట్లాడుతూ ఆధ్యాత్మికచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలి అని ఆయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెల్లుగురి వల్లపు రెడ్డి,రేటినేని ముత్యపు రావు,చింతపల్లి సుభాష్,అర్వపల్లి నర్సింహ,బోడ్డుపల్లి మహేందర్,ఎర్ర యాదగిరి, గోలి గిరి,రాయినబోయిన శ్రీను,రమావత్ దామోదర్, వెంకట్, రవి, కృష్ణయ్య,తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## గుండాల గోవింద్ యాదవ్ మృతి బాధాకరం

**గోవిందు మృతి గ్రామ ప్రజలకు తీరని లోటు**

**బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్**

దేవరకొండ ఫిబ్రవరి 4 (వార్త వేదిక సూర్య): దేవరకొండ నియోజకవర్గం పీఏపల్లి మండలం ఎల్లాపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి గుండాల గోవింద్ యాదవ్ మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ శాసన దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం ఎల్లాపురం గ్రామంలో గోవింద్ యాదవ్ మృత దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం గోవింద్ కుటుంబ సభ్యులకు ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గోవింద మృతి ఎల్లాపురం గ్రామ ప్రజలకు తీరనిలోటు అని ఆయన అన్నారు. గోవిందు ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుని ప్రార్థించారు. గోవింద్ కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వెలుగూరి వల్లపురెడ్డి, రేటినేని ముత్యపు రావు, చింతపల్లి సుభాష్,అర్వపల్లి నరసింహ, దీపావత్ నరేందర్, బొడ్డుపల్లి మహేందర్, ఎర్ర యాదగిరి,గొలి గిరి, రాయనబోయిన శీను, రామవత్ దామోదర్, కొండల్ యాదవ్, వెంకట్, రవి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## హైదరాబాద్ నగరంలో లక్ష డప్పులు వేల గొంతులు సభను జయప్రదం చేయండి

దేవరకొండ ఫిబ్రవరి 4, (వార్త వేదిక సూర్య): లక్షడప్పులువేలగొంతుకలు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవ శ్రీ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఫిబ్రవరి 07.02 2025న ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణకై హైదరాబాద్ నక్లెస్ రోడ్డు నుండి ట్యాంక్ బండ్ వరకు లక్ష డప్పులు వేల గొంతుకలు సంస్కృతిక ప్రదర్శన నిర్వహించే తలపెట్టిన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని దేవరకొండ స్థానిక ఐబీ గెస్ట్ హౌస్ నందు ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు దేవరకొండ నియోజకవర్గం నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు వాల్ పోస్టర్ ఆవిష్కరించారు.




ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా దండోరా ఉద్యమం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అనేక పోరాటాలు నిర్వహించాం ఎస్ సి .ఏ బి సి డి వర్గీకరణ న్యాయమైనది అని ఎంఆర్పిఎస్ కు ఇప్పుడు సమాజమంతా మద్దతిస్తుందని తెలియజేశారు దేవరకొండ నియోజకవర్గంలోని మాదిగ మాదిగ ఉపకులాలు లక్షల వేలాదిగా సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## ప్రజాపాలనలో అరెస్టులా..?

**బీసీ జనాభాపై ప్రభుత్వం తప్పుడు సర్వే లెక్కలు మానుకోవాలి**

**బిఆర్ఎస్ పార్టీ కొండమల్లెపల్లి మండల అధ్యక్షులు రమావత్ దస్రు నాయక్**

దేవరకొండ ఫిబ్రవరి 4, (వార్త వేదిక సూర్య): బీసీ జనాభాపై ప్రభుత్వం తప్పుడు సర్వే లెక్కలు మానుకోవాలి అని బిఆర్ఎస్ పార్టీ కొండమల్లెపల్లి మండల అధ్యక్షులు రమావత్ దస్రు నాయక్ అన్నారు. మంగళవారం బిసిల అసెంబ్లీ ముట్టడి సందర్భంగా దస్రు నాయక్‌ని హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .ప్రజాపాలనలో అరెస్టులా అని ఆయన అన్నారు. ప్రభుత్వం బీసీలపై సవితి తల్లి ప్రేమ చూపిస్తుందని, రాష్టంలో అధికంగా ఉన్న బీసీల ఓట్లతో అధి కారంలోకి వచ్చిన విషయం కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తుంచుకో వాల్లన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం బీసీ జనాభా 52శాతం గా ఉంటే,ప్రస్తుత కుల గణనలో 46శాతం చూపిస్తున్నారని,గతంలో ఓసీల జనాభా 10శాతం లోపు అని చెపుతుండంగా, ఇప్పుడు 15శాతం పెరిగిందని, అలాగే ఎస్సీ,ఎస్టీల జనాభా శాతం పెరిగితే, 50లక్షల మంది బీసీల జనాభా ను తక్కువ చేసి చూపడంలో ప్రభుత్వ వైఖరి



ఏమిటో అర్థం కావడంలేదు అని అన్నారు. ఇప్పటికే %జుఔ% రిజర్వేషన్ పేరుతో బిసి లకు తీవ్ర అన్యాయం జరుగుతుంది అని అన్నారు. మళ్ళీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పు కునేందుకు కుల గణన సర్వేను ఉపయోగించుకొని బిసి లను తక్కువ చూపి అన్యాయం చేస్తుందని తెలిపారు. బీసీలను



అన్యాయం చేస్తే అందరూ కలిసి వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడం ఖాయం అని తెలిపారు. బీసీలను అణచివేస్తే సహించేదిలేదని,బీసీ జనాభా తగ్గింపుపై తక్షణమే సమగ్ర సమీక్ష జరపాలని,లేకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం తప్పదని హెచ్చరించారు.


## అణగారిన వర్గాల ప్రతినిధిగా నల్గొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బరిలో ఉంటున్నా

**- రిటైర్డ్ హెడ్మాస్టర్ దామెర బాబురావు**

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 4(వార్తా వేదిక సూర్య): అణగారిన వర్గాల ప్రతినిధిగా నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బరిలో ఉంటున్నానని రిటైర్డ్ హెడ్మాస్టర్ దామెర బాబురావు తెలిపారు. 30 ఏళ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నానని.. నియోజకవర్గం ఏర్పడిన నాటి నుంచి ఇంతవరకు దళితులకు అవకాశం రాలేదని, ఒక్కసారి తనకు అవకాశం ఇవ్వాలని ఆయన ఉపాధ్యాయ ఓటర్లను కోరారు. మంగళవారం రామగిరి లోని నల్గొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మం నల్గొండ వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో దళితులు ఒక్కరు కూడా పోటీలో లేరని చెప్పారు. ప్రతిసారి అగ్రవర్ణాలే పోటీలో ఉంటున్నారని, తనకు అవకాశం ఇస్తే ఉపాధ్యాయులకు ఒక గొంతు గా ఉండి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తానన్నారు. ధర్మా టీచర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామెర ఉపేందర్ మాట్లాడుతూ ఖమ్మం నల్గొండ వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా దామెర బాబురావుకు మద్దతు తెలుపుతున్నామన్నారు. ఈ ఉపాధ్యాయ నియోజకవర్గంలో 90 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఉన్నారని.. కనీసం 5% కూడా లేని సామాజిక వర్గానికి చెందిన వారు మాత్రమే బరిలో నిలుస్తున్నారని చెప్పారు. నియోజకవర్గం నుండి ప్రతిసారి వారే ప్రాతినిధ్యం వహిస్తున్నారని గుర్తు చేశారు. దామెర బాబూరావు రిటైర్డు హెడ్ మాస్టర్ అని, అణగారిన



వర్గాలకు చెందిన వ్యక్తి అని, ఎన్నో పోరాటాలలో స్వయంగా పాల్గొని ఉపాధ్యాయుల సమస్యల కోసం కృషి చేశాడని ఉపేందర్ తెలిపారు. ఆర్థిక బలం, అంగ బలం తో కార్పొరేట్ శక్తులు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని, ఉపాధ్యాయులకు నగదు, విందులు, వినోదాల పేరుతో ఎరవేస్తున్నారని, అక్రమ పద్ధతుల్లో గెలవాలని




చూస్తున్నారని.. వాటికి అడ్డుకట్ట వేసేందుకు నిజమైన ప్రజాస్వామ్య, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడేందుకు, ఎస్సీ, ఎస్టీ, బీసీల మద్దతు తో మండలి గర్జించే గొంతుగా బాబూరావు ను బరిలో నిలుపుతున్నామన్నమన్నారు. ఉపాధ్యాయులందరూ బాబూరావు కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని, మండలిలో ఉపాధ్యాయుల సమస్యల సత్వర పరిష్కారానికి బాబూరావు ను ప్రతినిధిగా పంపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.





## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

**ఝూటా హామీలతో ప్రజలను తప్పుదోవ పట్టించి అధికారం చేజిక్కించుకున్న కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్పాలి**

**యువతకు అండగా ఉంటా**

**యువతకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి**

**పేదల పక్షాన బీఆర్ఎస్**

**కేసీఆర్ పాలనలో తెలంగాణలో స్వర్ణయుగం**

**నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

దేవరకొండ ఫిబ్రవరి 4, (వార్తా వేదిక సూర్య): స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ యువతకు పిలుపునిచ్చారు. మంగళ వారం కొండమల్లేపల్లి పట్టణంలో జరిగిన మండల యువకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువతకు అండగా ఉంటా అని ఆయన భరోసా ఇచ్చారు. యువతకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి ఆయన ప్రభుత్వాని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినప్పటికి ఏ ఒక్క హామీని అమలు చేయలేదని,అలవి కానీ హామీలతో కాంగ్రెస్ అధికారం చేపట్టింది. తీరా గెలిచాక ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని ఆయన విమర్శించారు తులం బంగారం, నాలుగు వేల పెన్షన్, రైతు భరోసా రూ.15 వేలు ఇలా అనేక హామీలను విస్మరించిందని ఆయన మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా ప్రశ్నించే గొంతుకులపై ఉక్కుపాదం మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రజల తరఫున పోరాడుతున్న బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు కేసులు పెడుతున్నారని విమర్శించారు. ఎన్ని కేసులు పెట్టినా పేదల కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని స్పష్టం చేశారు. పేదల పక్షాన బీఆర్ఎస్ పార్టీ నిలుస్తోందని అన్నారు.

కేసీఆర్ పాలనలో తెలంగాణలో స్వర్ణయుగం కొనసాగిందన్నారు. అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడంతో పాటుగా గడపగడపకూ సంక్షేమ పథకాల ఫలాలను అందించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ప్రజలు కాంగ్రెస్ పాలనతో విసుగు చెందారని ఆయన విమర్శించారు.

ఝూటా హామీలతో ప్రజలను తప్పుదోవ పట్టించి అధికారం చేజిక్కించుకున్న కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో దేవర కొండ మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,రేటినేని ముత్యపు రావు,రమావత్ తులిసిరామ్,ఇస్లావత్ అభిషేక్,బషీర్,హాబీబ్,పీటర్, తదితరులు పాల్గొన్నారు.



## పీఏ పల్లి ఉమ్మడి మండలంలో లక్ష డప్పులు వేల గొంతులు పోస్టర్ ఆవిష్కరణ

**కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు**

దేవరకొండ ఫిబ్రవరి 4 (వార్త వేదిక సూర్య): ఎస్సీ వర్గీకరణములపై లక్ష డబ్బులు వేల గొంతులో మాదిగల భారీ సంస్కృత ప్రదర్శన ఫిబ్రవరి 7 ఉదయం 10 గంటలకు ఎల్బీ స్టేడియం నుండి పెద్ద అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగుతుందని పిఏ పల్లి ఉమ్మడి మండలం అంగడిపేట స్టేజీ వద్ద మంగళారం నాడు లక్ష డప్పుల వేల గొంతున కార్యక్రమాల ఆవిష్కరించిన ఎమ్మార్పీఎస్ నాయకులు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మన డప్పు మన పాట ఇప్పటివరకు ఎన్నో ఉద్యమాలకు ప్రాణం పోశాయని పత్తి ఉద్యమానికి నడవక నేర్పాయి మన ఆట ఆటలే ఉద్యమాలకు అంతిమ విజయం అందించాయి అందుకు తెలంగాణ రాష్ట్ర ఉద్యమం జీవన సాక్ష్యం ఇప్పుడు మన జాతి విముక్తి కోసం పాడే పాటలతో జాతిలో చైతన్యాన్ని నుంచి మనం కొట్టి డప్పులతో ప్రతి గుండెను తట్టి లేపి మన జాతి సంస్కృతిని వారసత్వాన్ని పోరాటం ద్వారా జాతిని గెలిపించి దిశగా నడిపించాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో దేవరకొండ మాజీ డివిజన్ అధ్యక్షులు మద్దిమడుగు సదానందం( హైటెక్ శీను) దేవరకొండ డివిజన్ అధ్యక్షులు గోపాల్ డివిజన్ నాయకులు పేర్వా ల వెంకటయ్య మాజీ ఎంపిటిసి పీఏ పల్లి మాజీ సర్పంచ్ మద్దిమడుగు ముత్యాలు మండల నాయకులు ధర్మపురం శ్రీనివాస్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మద్దిమడుగు అధ్యక్షులు సాయి పోలే మహేందర్ పోతెం కరుణాకర్ బుర్రి ఎంకన్న జిల్లా రాములు ఎంఆర్పిఎస్ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## హలో మాదిగ విద్యార్థి ఛలో హైదరాబాద్...

**- నల్ల శ్రీకాంత్ జాంభవ్**

దేవరకొండ ఫిబ్రవరి 4 న్యూస్ (వార్తా వేదిక సూర్య): దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లక్షల డప్పులు - వేల గొంతులు మహా ప్రదర్శన వాల్ పోస్టర్ ఆవిష్కరణ మంగళవారం నాడు జరిగింది. పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 7న హైదరాబాదులో నిర్వహించబోయే "లక్షల డప్పులు - వేల గొంతులు" వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఎం ఎస్ ఎఫ్ చింతపల్లి మండలం అధ్యక్షులు రమేష్ మాదిగ అధ్యక్షతన నిర్వహించడం




జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకొండ నియోజకవర్గం MSF ఇంచార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్ హాజరై మాట్లాడుతు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలుకై ఫిబ్రవరి 07 న హైదరాబాద్ లో జరుగు "లక్షల డప్పులు - వేల గొంతులు మాదిగల భారీ సాంస్కృతిక మహా ప్రదర్శనకు ప్రభుత్వం కళాశాలలో లో ఉన్న ప్రతి మాదిగ విద్యార్థులు తరలిరావాలని SC రిజర్వేషన్ల వర్గీకరణ సామాజిక న్యాయమని సబ్బండ వర్గాల ప్రజలు,ప్రజాస్వామిక వాదులు మద్దతు తెలుపుతున్నారని అట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకై ప్రతి మాదిగ డప్పును భుజాన వేసుకొని సిద్ధపడి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు నల్ల కాశయ్య, MSF మహిళా మండల అధ్యక్షురాలు అంకుర్ అఖిల, శిరీష, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




## విద్యార్థులకు నోట్ బుక్స్, స్టేషనరీ పంపిణీ



**చౌటుప్పల్, ఫిబ్రవరి 4 (వార్తావేదిక సూర్య):** చౌటుప్పల్ మండలంలోని మసీదుగూడెం గ్రామ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామానికి చెందిన మర్రి శ్యాంసుందర్ రెడ్డి తన భార్య స్వర్గీయ మర్రి సరస్వతి జయంతి ని పురస్కరించుకొని ఆమె జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, స్టేషనరీ ఐటమ్స్, లంచ్ బాక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు మర్రి శ్యాంసుందర్ రెడ్డి, బల్వంత్ రెడ్డి, వంశీధర్ రెడ్డి, మానస లు కార్యక్రమానికి హాజరైన విద్యార్థుల ప్రతిభను పరిశీలించి వారిని అభినందించారు. పాఠశాల అభివృద్ధి కొరకు భవిష్యత్తులో తమ వంతు సహకారం అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రావుల విశ్వరూపరెడ్డి, బి సుమతి, అంగన్వాడీ టీచర్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ దయాకర్ జన్మదిన వేడుకలలో పాల్గొన్న టిజెయు జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా

**యాదాద్రి భువనగిరి జిల్లా,ఫిబ్రవరి 4 (వార్తావేదిక సూర్య):** భువనగిరి పట్టణానికి కి చెందిన సీనియర్ జర్నలిస్టు డిడి న్యూస్ దాత్రిక్ దయాకర్ జన్మదిన సందర్భంగా ఆయన స్వగృహం కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి జన్మదిన




శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.
వారితోపాటు తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్న బత్తిని మత్యాస్ , జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఖదిర్, రెహమాన్, జిల్లా ప్రచార కార్యదర్శి బైరపాక సిరిల్,జర్నలిస్టులు మహమ్మద్ ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా శ్రీ భద్రావతి దేవి కళ్యాణ మహోత్సవం

**చౌటుప్పల్,ఫిబ్రవరి 4 (వార్తావేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ శ్రీ శివ భక్త మార్కండేయ దేవస్థానంలో మంగళవారం 39వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ భద్రావతి దేవి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు స్వామివారి కళ్యాణం ఎదుర్కోల మహోత్సవం అంగరంగ వైభవంగా భక్తులు నిర్వహించారు. అనంతరం స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా తెలిపారు స్వామి వారి కల్యాణ మహోత్సవం తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి కళ్యాణాన్ని తిలకించారు అనంతరం దేవాలయ ఆవరణలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమాలు పలువురు భక్తులను తాకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు, శ్రీ శ్రీ శివ భక్త మార్కండేయ దేవస్థానం అధ్యక్షులు

గోషిక నరసింహ దేవాలయ ప్రధాన కార్యదర్శి గోషిక భవనా ఋషి, తడక నరసింహ, గోశిక పూర్ణచందర్ అప్పం జనార్ధన్ బడుగు నరసింహ, పోలోజు రాజు చారి, బడుగు శ్రీరాములు పోలోజు వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి, ఆకతాయిల ఆగడాలను అరికట్టాలి

**గండిపేట్, (వార్త వేదిక సూర్య) :** గంజాయి ఆకతాయిల ఆగడాలను అరికట్టాలని నార్సింగి పోలీసు ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డిని మణికొండ మున్సిపల్ ప్రెసిడెంట్ జితేందర్ కోరారు. ఈ మేరకు ఇన్ స్పెక్టర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అల్కాపూర్ టౌన్షిప్ లో జరిగిన చైన్ స్నాచింగ్ వంటి వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నిత్యం పెట్రోలింగ్ పెంచాలని, మణికొండ మున్సిపల్ లిమిట్స్ లో గల రాయదుర్గం, నార్సింగి పోలీసు ఉన్నత అధికారులను ఇవాళ మణికొండ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ తరపున కోరామన్నారు. ఇన్‌స్పెక్టర్ సూచన మేరకు అన్ని పార్టీల యువత ముందుకు రావాలని, కాలనీ అసోసియేషన్స్ తో మమేకమై




పోలీసు వారికి ఎప్పటికపుడు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్, యూత్ ప్రెసిడెంట్ సతీష్, మైనారిటీ ప్రెసిడెంట్ హాజీ, ముఖ్య నాయకులు పురుషోత్తం, రమేష్, శ్రవణ్, అఖిల్, శరత్, మహేష్ రెడ్డి పాల్గొన్నారు.

# సాగునీటి జలాలను సాధించుకొని మన ప్రాంత భూములను సస్యశ్యామలం చేసుకుందాం

### జలసాధన సమితి నాయకులు కంచరకుంట్ల వెంకట్ రెడ్డి



**చౌటుప్పల్, ఫిబ్రవరి 4 (వార్తావేదిక సూర్య):** సాగునీటి జలాలను సాధించుకొని మన ప్రాంత భూములను సాగులోకి తెచ్చుకుని పచ్చని పైర్లతో సస్య శ్యామలం చేసుకుందామని శ్రీ ఆందోల్ మైసమ్మ జలసాధన సమితి నాయకులు, లక్కారం నీటి సంఘం చైర్మన్ కంచరకుంట్ల వెంకట్ రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారం గ్రామంలో మంగళవారం జలసాధన సమితి నాయకులు సాగునీటి ఆవశ్యకత గురించి రైతులలో అవగాహన కల్పించడం కోసం రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేశారు. గొలుసుకట్టు చెరువులు అయినటువంటి డి. నాగారం, మల్కాపురం, ఖైతాపురం, లక్కారం తదితర చెరువులలోకి పిల్లాయిపల్లి కాల్వ నీటిని మల్లించేందుకు వివిధ గ్రామాల ప్రజలు ఐక్య మత్యంతో ముందుకు వెళ్లాలని రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మూసీ జలాలు పీలాయిపల్లి కాలువ ద్వారా కొత్తగూడెం నుండి పోచంపల్లి వెళ్లే దారి ప్రక్కన చిన్న మూసీపై గల మైసమ్మకత్వలో కలుస్తున్నాయని, మైసమ్మ కత్వకు అతి సమీపంలో ఉన్న పిల్లాయి పల్లి కాలువ నీటిని ఎత్తి పోతుల ద్వారా మల్కాపురం చెరువులోకి మళ్లిస్తే ఆ నీరు కైతాపురం, లక్కారం, చౌటుప్పల్, తాళ్ళసింగారం, లింగోజీగూడెం, పంతంగి, ఆరెగూడెం, గుండ్రాంపల్లి, ఏపూర్ గ్రామాలలోని చెరువులు, కుంటలలోనికి నీరు చేరుతుందన్నారు. ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే, జిల్లా మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి మన ప్రాంతాన్ని పచ్చని పైర్లతో సస్య శ్యామలం చేసుకుందామని వెంకట్ రెడ్డి కోరారు. ఆయన వెంట జల సాధన సమితి నాయకులు మెట్టు సుదర్శన్ రెడ్డి, గోపి సుధాకర్, ముత్యాల భూపాల్ రెడ్డిలు ఉండగా. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్ లు కొయ్యడ సైదులు గౌడ్, కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కంచరకుంట్ల రాంరెడ్డి, ఆకుల ఇంద్రసేనారెడ్డి, గుండెబోయిన వేంకటేష్ యాదవ్, ఊదరి వెంకటేష్ మహాజన్, కాసర్ల నర్సిరెడ్డి, గోపనబోయిన మహేష్ యాదవ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.




# బిజెపి జిల్లా అధ్యక్షుడు వర్షిత్ రెడ్డికి ఘన స్వాగతం

### ఘనంగా వర్షిత్ రెడ్డి జన్మదిన వేడుకలు, దేవాలయంలో పూజలు

**చౌటుప్పల్, ఫిబ్రవరి 4 (వార్తావేదిక సూర్య):** భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులుగా రెండవసారి నియమితులైన నాగం వర్షిత్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రారావు లకు మంగళవారం చౌటుప్పల్ మండలంలోని దండు మల్కా పురం శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయం వద్ద బిజెపి చౌటుప్పల్ మండల, మున్సిపల్ కమిటీలు, బీజేవైఎం ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి గజమాల శాలువాలతో సన్మానం చేశారు. వర్షిత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శ్రీ ఆందోల్ మైసమ్మ దేవా లయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దిండు భాస్కర్ ఆధ్వర్యంలో వర్షిత్ రెడ్డి చేత కేక్ కట్ చేయించి జన్మదిన వేడుకలను నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో నాయకులు దూడల భిక్షంగౌడ్, రమణగోని శంకర్, గుజ్జుల సురేందర్ రెడ్డి, కైరంకొండ అశోక్, కడారి కల్పన ఐలయ్య యాదవ్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, కంది లక్ష్మారెడ్డి, బత్తుల జంగయ్య గౌడ్, దాసోజు బిక్షమాచారి, మునగాల తిరుపతిరెడ్డి, పోలోజు శ్రీధర్ బాబు, శాగ చంద్రశేఖర్ రెడ్డి, చినుకని మల్లేశం, పబ్బు వంశీ, కట్ట కృష్ణ, వనం ధనంజయ, కడవేరి పాండు, మిరియాల రవి, కడారి ఐలయ్య, బడుగు కృష్ణ, నందగిరి వెంకటేశం, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంబిటస్ ది స్కూల్‌లో ఘనంగా వసంత పంచమి వేడుకలు..అక్షరాభ్యాసం..

### అంబిటస్ విద్య సంస్థల చైర్మన్ కుంచారం జైపాల్ రెడ్డి

**చౌటుప్పల్, ఫిబ్రవరి 4 (వార్తావేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డులోని అంబిటస్ ది స్కూల్ చౌటుప్పల్ నందు వసంత పంచమి... అక్షరాభ్యాసం వేడుకలను అంబిటస్ విద్య సంస్థల చైర్మన్ కుంచారం జైపాల్ రెడ్డి ఆధ్యర్యంలో సోమవారం ఎంతో ఘనంగా నిర్వహంచినారు. ఈ కార్యక్రమాన్ని అంబిటస్ విద్య సంస్థల చైర్మన్ కుంచారం జైపాల్ రెడ్డి, జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించినారు. అనంతరం విగ్నేశ్వర, మహాసరస్వతి హెూమ పూజా కార్యక్రమాలు చైర్మన్ కుంచారం జైపాల్ రెడ్డి, పిసాటి శ్రీకాంత్ రెడ్డి లు ఘనంగా నిర్వహించారు. వేద పండితులు సామూహిక పూజ నిర్వహించి, నూతన - ప్రవేశం పొందిన చిన్నారులకు అక్షరాభ్యాసం గావించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా చైర్మన్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ... జ్ఞాన సరస్వతి దేవి ఆస్సులతో విద్యార్థులు సంస్కారవంతమైన జ్ఞానాన్ని పెంపోదించుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులు కూడా నిత్యం నూతన విషయాలని విద్యార్థులకు అందించి వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఢమరుకం నుండి వెలువడిన శబ్దాలే సంస్కృత




భాష అని, ఈనాటి ప్రపంచం లోని అన్ని భాషలకు సంస్కృతం మొదటిదని అన్నారు. అంబిటస్ ది స్కూల్ లో చదువుతో పాటు, సంస్కారాన్ని అందిస్తూ ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదిగేట ట్టుగా ఏనలేని కృషి చేస్తోందని, భారతీయ కళలకు నిలయమైన ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలను, తమ పాఠశాలలో నిర్వహిస్తున్నామని చైర్మన్ జైపాల్ రెడ్డి తెలిపారు. నర్సరి చిన్నారులు ఎంతో రాగయుక్తంగా సరస్వతి శ్లోక పఠనం చూప రులను ఎంతగానో ఆకట్టుకున్నారు. అనంతరం పూజా కార్య క్రమానికి విచ్చేసిన విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థులకు ప్రజలకు భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మంలో విద్యార్థుల తల్లిదండ్రులు, పట్టణ ప్రజలు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





# మౌనికారెడ్డికి ప్రముఖుల పరామర్శ...

### - ఇటీవలే రోడ్డు ప్రమాదంలో చనిపోయిన తమ్ముడు శ్రీనివాసులురెడ్డికి నివాళులు.

**జూబ్లీహిల్స్(హైదరాబాద్)ఫిబ్రవరి 4 (వార్తావేదిక సూర్య):** మౌనిక చారిటబుల్ ఫౌండేషన్, వీజఖీ ట్రస్టు అధినేత్రి మౌనిక రెడ్డిని తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు సినీ, రాజకీయ, సినీ, అధికార, మీడియా సంస్థల ప్రముఖులు పరామర్శించారు.
మౌనికరెడ్డి సోదరుడు, ఎంసిఎఫ్ ట్రస్టు మెంబర్ అయినా చెలికం శ్రీనివాసులురెడ్డి గత నెల జనవరి 1వ తేదిన నూతన సంవత్సరం రోజున తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. దీనితో మౌనిక రెడ్డి, ఆమె కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. నెల్లూరు జిల్లాలోని సొంత్తూరులో అంత్యక్రియలు, కర్మకాండ లాంటి కార్యక్రమాలు ముగిసాక మౌనిక రెడ్డి హైదరాబాద్ కు చేరుకున్నారు. మరణించిన సమయంలో మౌనిక రెడ్డి స్నేహితులు, శ్రేయోభిలాషులు, వివిధ వ్యాపార, సినిమా, పత్రికా రంగాల్లోని ప్రముఖులు, CEOలు సన్నిహితులు, ఫ్యామిలీ ఫ్రెండ్స్, ప్రముఖ డాక్టర్స్, వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులైన మిత్రులు, IPS, IAS, IRS, IFS అధికారులు/మిత్రులు, వేరు వేరు ప్రదేశాల్లో, మరియు కొంతమంది విదేశాల్లోని వారి ప్రముఖ మిత్రులు అంతా ఫోన్ లో పరామర్శించారు. ఇక తాజాగా హైదరాబాద్ వచ్చాక మౌనిక రెడ్డి ఇంటికి వచ్చి పరామర్శించిన వారిలో ఎంతో మంది ప్రముఖులు ఉన్నారు. గత రెండు రోజులుగా
హైదరాబాద్ లోని మౌనిక రెడ్డి నివాసానికి/కార్యాలయానికి వెళ్లి ఆమెను, ఆమె కుటుంబసభ్యులను పరామర్శించారు. మౌనిక రెడ్డి తమ్ముడి చిత్రపటానికి పూలువేసి నివాళులు అర్పించారు. మౌనిక రెడ్డికి ధైర్యం చెప్పి, పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ‘తండేల్’ సాంగ్స్‌కి వచ్చిన అద్భుతమైన రెస్పాన్స్ చాలా ఆనందాన్ని ఇచ్చింది : దేవిశ్రీ ప్రసాద్

యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య, సాయి పల్లవి హైలీ యాంటిసిపేటెడ్ మూవీ ‘తండేల్’. చందూ మొండేటి దర్శకత్వంలో మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో గీతాఆర్ట్స్ బ్యానర్‌పై ఫ్యాషనేట్ ప్రొడ్యూసర్ బన్నీవాసు నిర్మించిన ఈ చిత్రం ఫిబ్రవరి 7న ప్రపంచ వ్యాప్తంగా భారీగా విడుదల కానుంది. ఇప్పటికే రిలీజైన ప్రమోషన్స్ కంటెంట్ హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేసింది. రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ అందించిన పాటలు చార్ట్ బస్టర్ హిట్స్ గా టాప్ ట్రెండింగ్ లో వున్నాయి. ఈ సందర్భంగా దేవిశ్రీ ప్రసాద్ విలేకరుల సమావేశంలో ‘తండేల్’ విశేషాలు పంచుకున్నారు.



**‘తండేల్’ పాటలన్నీ చాలా పెద్ద హిట్స్ అయ్యాయి.. పాటలకి వస్తున్న రెస్పాన్స్ చూస్తే ఎలా అనిపిస్తోంది?**

చాలా హ్యాపీ అండి. చాలా రోజుల తర్వాత వస్తున్న లవ్ స్టోరీ. బుజ్జితల్లి రిలీజైన వెంటనే ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. సుకుమార్ గారు పాట విని నీ ఆల్ టైం టాప్ ఫైవ్ లో ఉంటుదని చెప్పారు. అలాగే శివుని పాట, హైలెస్సో పాటలు గొప్పగా జనాల్లోకి వెళ్ళాయి. ఆడియన్స్ సాంగ్స్ ని చాలా ఎంజాయ్ చేస్తున్నారు.

**లవ్ స్టోరీ అనగానే మీపేరే వినిపిస్తుంటుంది? ఎలా అనిపిస్తుంది?**

బిగినింగ్ లో చేసిన నువ్వు వస్తావంటే నేనొద్దంటానా?, వర్షం, ఆర్య, 100% లవ్ లాంటి లవ్ స్టోరీస్ తో పాటు శంకర్ దాదా, మాస్ లాంటి కమర్షియల్ సినిమాలుకు కూడా అంతే అద్భుతమైన రెస్పాన్స్ ఆడియన్స్ నుంచి వచ్చింది. ఎలాంటి సినిమా అయినా చేయగలననే పేరు రావడం, అందులో లవ్ స్టోరిస్ కి నేనైతే బావుంటనని అందరూ భావించడం గాడ్ బ్లెస్సింగ్ గా భావిస్తాను. ప్రేమ కథలు ఎవర్ గ్రీన్. అందరూ రిలేట్ చేసుకునేలా వుంటాయి. ప్రేమ పాటలు ఎక్కువ కాలం నిలబడతాయి.

బన్నీకి ఇప్పటికీ ఓ కోరిక వుంది. ఆరుకి ఆరు లవ్ సాంగ్స్ వుండే లవ్ స్టోరీ చేయాలని. మొన్న ఓ పేపర్ మీద గుర్తుపెట్టుకో మనం అలాంటి సినిమా చేద్దామని రాసిచ్చారు. (నవ్వుతూ) ‘తండేల్’ మ్యూజిక్ కి దేవికి ఫిక్స్ అయిపోమని బన్నీ ముందే అరవింద్ అంకుల్ తో చెప్పారు.

**సముద్రం బ్యాక్ డ్రాప్ లో మీరు చేసిన ఉప్పెన పెద్ద హిట్. ‘తండేల్’లో కూడా సముద్రం బ్యాక్ డ్రాప్ వుంది. కథ విషయంలో ఎలాంటి డిఫరెన్స్ వుంటుంది ?**

నాకు కంప్లీట్ రస్టిక్ ఫోక్ స్టోరీ వున్న సినిమా చేయలనే వుండేది. ఆ కోరిక రంగస్థలంతో తీరింది. అందులో పాటలన్నీ జానపద మూలల్లో నుంచి చేసినట్లుగా వుంటుంది. మళ్ళీ అలాంటి ఫోక్ టచ్ వున్న సినిమా ఉప్పెన. అయితే అందులో కంపోజిషన్ కాస్త సూఫీ స్టయిల్, క్లాస్ మిక్స్ చేసినట్లుగా వుంటుంది. కథలు పరంగా రెండిటికి పొంతనలేదు. ‘తండేల్’ కూడా అంతే. ఇది ప్యూర్ లవ్ స్టోరీ. పాకిస్తాన్ సరిహద్దులలో చిక్కుకున్న మన మత్స్యకారుల కథ. రియల్ ఇన్సిడెంట్స్ ఆధారంగా రాసుకున్న కథ. ఇప్పటికే మూడు పాటలు విన్నారు. రాబోయే పాటలు కూడా అద్భుతంగా వుంటాయి. నేపధ్య సంగీతం కూడా చాలా ఫ్రెష్ గా వుంటుంది.

**ఈ సినిమాలో మిమ్మల్ని ఎట్రాక్ట్ చేసిన అంశాలు ఏమిటి?**

డైరెక్టర్ చందూ గ్రేట్ విజన్ తో సినిమా తీశాడు. చాలా అద్భుతంగా ప్రజెంట్ చేశాడు. చైతు గారు ఈ సినిమా కోసం చాలా హార్డ్‌వర్క్ చేశారు. ఆయన ట్రాన్స్ఫర్మేషన్, పెర్ఫార్మెన్స్ చాలా సర్ ప్రైజింగ్‌గా వుంటుంది. ఎమోషన్స్ చాలా అద్భుతంగా పండించారు. కొత్త నాగచైతన్యని చూడబోతున్నారు. సాయి పల్లవి అద్భుతమైన నటి. ఇందులో కూడా సాయి పల్లవి పెర్ఫార్మెన్స్ ఎక్స్ ట్రార్డినరీ గా వుంటుంది. కళ్ళతో కూడా పెర్ఫార్మెన్స్ ఇచ్చారు, ఈ ఇద్దరి కెమిస్ట్రీ అదిరిపోయింది. సెకండ్ హాఫ్ లో వచ్చే ఓ సీక్వెన్స్ చాలా అద్భుతంగా వుంటుంది. అది బిగ్ స్క్రీన్ పై చూడాల్సిందే. ఇందులో చాల మంచి యాక్షన్ , బోట్ సీక్వెన్స్ లు వున్నాయి. ఫైట్ సీక్వెన్స్ లు చాలా బాగా తీశారు. నిర్మాత బన్నీ వాసు గారు, అరవింద్ అంకుల్ చాలా గ్రాండ్ గా సినిమా తీశారు. సినిమా ఖచ్చితంగా పెద్ద విజయం సాధిస్తుందని టీం అంతా చాలా కాన్ఫిడెంట్ గా వున్నాం.

**బుజ్జితల్లి పాట ఎలా పుట్టింది ?**

కథ చెప్పినప్పుడే కొన్ని ట్యూన్స్ వచ్చేస్తాయి. బుజ్జితల్లి ట్యూన్ కూడా అలా వచ్చింది. హమ్ చేస్తూ పియోనో ప్లే చేశాను. ఆ వీడియో చందూ షూట్ చేసి పోస్ట్ చేశాడు. అప్పుడు వచ్చిన ట్యూన్ అది. పాట మధ్యలో అమ్మాయి పేరు వస్తే చాలా అందంగా వుంటుంది. ఈ పాట మధ్యలో కూడా బుజ్జి తల్లి అనే వర్డ్‌కి మంచి ప్లేస్ మెంట్ దొరికింది. పాట రిలీజైన వెంటనే వైరల్ అయి ట్రెండ్ అవ్వడం చాలా ఆనందాన్ని ఇచ్చింది.

# వీరమల్లుతో పాన్ ఇండియా విజయం :ఎ.ఎం. రత్నం

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా తాను నిర్మిస్తున్న భారీ చిత్రం ‘హరి హర వీరమల్లు’ ఘన విజయం సాధిస్తుందని ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం నమ్మకం వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 4న తన పుట్టినరోజు సందర్భంగా ప్రకటన విడుదల చేసిన ఎ.ఎం. రత్నం, ‘హరి హర వీరమల్లు’తో పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు ప్రేక్షకుల హృదయాల్లో చిర స్థాయిగా నిలిచిపోయే చిత్రాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఎ.ఎం.రత్నం సమాజంలో సానుకూలతను వ్యాప్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. తన చుట్టూ ఉన్న ప్రతి ఒక్కరితో పాటు మన దేశం, సమాజం మెరుగ్గా ఉండాలని కోరుకుంటారు. గొప్ప అయ్యప్ప భక్తుడైన ఎ.ఎం.రత్నం, 42 సంవత్సరాలుగా స్వామి మాలను ధరిస్తూ శబరిమల యాత్రను కొనసాగిస్తున్నారు. తన వినయం, దాతృత్వం, నిబద్ధత, అంకితభావానికి పేరుగాంచిన ఈ అగ్ర నిర్మాత, భారతీయ సినిమా యొక్క సాంకేతిక విలువలు, ప్రమాణాలను మెరుగుపరచాలని మరియు చిత్ర పరిశ్రమను మెరుగుపరచాలని ఎల్లప్పుడూ కోరుకుంటారు. ఎ.ఎం.రత్నం ప్రస్తుతం జాతీయ సమగ్రత గురించి మాట్లాడే భారీ బడ్జెట్ పీరియడ్ డ్రామా, హరి హర వీర మల్లును నిర్మిస్తున్నారు. పవన్ నటిస్తున్న మొదటి పాన్ ఇండియా సినిమా ఇదే కావడం విశేషం.

ఎ.ఎం.రత్నం అత్యంత ప్రతిష్టాత్మకంగా భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పవన్ కళ్యాణ్ చారిత్రాత్మక యోధుడిగా నటిస్తోన్న ఈ ఎపిక్ యాక్షన్ డ్రామా, పాన్ ఇండియా స్థాయిలో విడుదలై ఘన విజయం సాధిస్తుందని ఎ.ఎం.రత్నం నమ్మకం వ్యక్తం చేశారు.




# వరల్డ్ వైడ్‌గా ఫిబ్రవరి 28న ‘శబ్దం’



‘వైశాలి’తో సూపర్‌హిట్‌ని అందించిన హీరో ఆది పినిశెట్టి, దర్శకుడు అరివళగన్‌లు రెండోసారి మరో ఇంట్రస్టింగ్ సూపర్‌నేచురల్ క్రైమ్ థ్రిల్లర్ ‘శబ్దం’ కోసం చేతులు కలిపారు. 7జి ఫిల్మ్స్ శివ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్ పోస్టర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజా మేకర్స్ ‘శబ్దం’ రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేశారు. ఈ చిత్రం ఫిబ్రవరి 28, 2025న తెలుగు, తమిళం, కన్నడ హిందీ భాషలలో ఒకేసారి ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల అవుతుందని మేకర్స్ అఫీషియల్ గా ప్రకటించారు. ‘వైశాలి’లో ‘వాటర్’ హారర్ ఎలిమెంట్ తో అందరినీ ఆకట్టుకున్న దర్శకుడు అరివజగన్ ఈ సినిమాలో ‘సౌండ్’ అనే సూపర్ నేచురల్ ఫ్యాక్టర్‌గా ఉపయోగించారు. లక్ష్మీ మీనన్ ఈ సినిమాలో హీరోయిన్. సిమ్రాన్, లైలా, రెడిన్ కింగ్స్లీ, ఎంఎస్ భాస్కర్, రాజీవ్ మీనన్ వంటి ప్రముఖ నటులు ఈ చిత్రంలో నటిస్తున్నారు. 7జి ఫిల్మ్స్ శివ తమిళ చిత్ర పరిశ్రమలో 225 కి పైగా చిత్రాలను పంపిణీ చేసి ద్రౌపతి, రుద్ర తాండవం వంటి చిత్రాలను సహ నిర్మాతగా చేయడం ద్వారా ప్రముఖ స్థానాన్ని కలిగి వుంది. ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని నిర్మించడం ద్వారా ఆయన ఇప్పుడు నిర్మాతగా తన ప్రయాణాన్ని ప్రారంభించారు. ఇది ఇప్పటివరకు ఆది కెరీర్‌లో మొదటి భారీ బడ్జెట్ చిత్రం.

# ముగ్గురు భామల మధ్య యశ్



రాక్‌స్టార్ యశ్ ఈ పేరు తెలియని వారుండరు. ప్రస్తుతం ఆయన గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో భారీ కాన్వాయ్‌పై టాక్సిక్ తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. డ్రగ్స్ మాఫియా నేపథ్యంలో తెరకెక్కుతోన్న చిత్రమిది. ఇప్పటికే రిలీజ్ అయిన యశ్ లుక్ ప్రతీది అంచనాలు పెంచేస్తుంది. కియారా అద్వానీ, నయనతార లాంటి స్టార్ హీరోయిన్లు నటిస్తున్నారు. ఇప్పటికే మూడు షెడ్యూళ్ల షూటింగ్ కూడా పూర్తయింది. తాజాగా సినిమాకి సంబంధించి మరో ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ వైరల్ అవుతుంది. బెంగుళూరులో నాల్గవ షెడ్యూల్ కూడా మొదలైనట్లు తెలుస్తోంది.

ఈ షెడ్యూల్‌తో నయనతార, హ్యూమాఖురేషీ, తారా సుతారియా సెట్స్‌లోకి అడుగు పెట్టారట. ముగ్గురిపై కొన్ని కాంబినేషన్ సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారట. అయితే వాళ్ల ముగ్గురి మధ్యలో యశ్ ఉన్నాడా? లేదా? అన్నది తెలియాల్సి ఉంది. అలాగే ఇదే షెడ్యూల్ లో యశ్ సహా ప్రధాన తారగణంపై మరికొన్ని కీలక సన్నివేశాలు చిత్రీకరించనున్నారని సమాచారం. నయన్, ఖురేషీ, తార మధ్య వచ్చే ఈ సన్నివేశాలు ఎంతో స్టైలిష్ గా ఉంటాయట. ఇక్కడే మరో క్లారిటీ కూడా వస్తుంది. ఈ సినిమాలో కరీనా కపూర్ కూడా నటిస్తుందనే ప్రచారంలో ఉంది. కానీ హ్యూమా ఖురేషీ ఎంటర్ అయిన నేపథ్యంలో కరీనా చిత్రంలో లేనట్లే కనిపిస్తోంది. వాస్తవానికి కరీనా పేరే ముందుగా తెరపైకి వచ్చింది. కానీ పారితోషికం విషయంలో పొంతన కుదరకపోవడంతో ఆమె తప్పుకుందనే ప్రచారం జరిగింది.

# పెద్ద సౌండ్ చేసే ‘భవానీ వార్డ్ 1997’ - రాజ్ కందుకూరి

హారర్, సస్పెన్స్, థ్రిల్లర్ కాన్సెప్ట్‌తో ‘భవానీ వార్డ్ 1997’ చిత్రాన్ని జీడీఆర్ మోషన్ పిక్చర్, విభూ మీడియా సమర్పణలో చంద్రకాంత



సోలంకి, జీడీ నరసింహా నిర్మించారు. ఈ మూవీకి జీడీ నరసింహా దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో గాయత్రీ గుప్తా, గణేష్ రెడ్డి, పూజా కేంద్రే, సాయి సతీష్, జబర్దస్త్ అప్పారావు, ఈశ్వర్ బాబు ధూళిపూడి తదితరులు నటించారు. ఈ మూవీ ఫిబ్రవరి 7న రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో సోమవారం నాడు ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ నిర్మాత రాజ్ కందుకూరి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ ఈవెంట్‌లో.. ప్రముఖ నిర్మాత రాజ్ కందుకూరి మాట్లాడుతూ..లి “భవానీ వార్డ్ 1997’ ఈ మూవీ టైటిల్ పోస్టర్‌ను నేనే లాంఛ్ చేశారు. సాయి సతీష్ పిలవడం వల్లే నేను ఇక్కడకు వచ్చాను. సినిమా రిలీజ్ టైం దగ్గర పడుతుంటే టీంకు ఓ టెన్షన్ ఉంటుంది. ఈ సినిమాను ఎంతో కష్టపడి చేశారు. అది వీళ్ల మాటల్లోనే అర్థం అవుతోంది. ఇక ఆడియెన్స్ ఇచ్చే రిజల్ట్ కోసం వీరంతా ఎదురుచూస్తున్నారు. వీళ్ల టెన్షన్ పోగొట్టేందుకు, మోరల్ సపోర్ట్ ఇచ్చేందుకు వచ్చాను. కంటెంట్ ఉన్న సినిమాలే ఇప్పుడు ఆడుతున్నాయి.

ఈ చిత్రంలో కంటెంట్ ఉందని నేను నమ్ముతున్నాను. నాకు హారర్ చిత్రాలంటే చాలా ఇష్టం. ఈ మూవీ పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను. చిన్న చిత్రాలే పెద్ద సౌండ్ చేస్తున్నాయి. ఇలాంటి సినిమాలకు మీడియా సపోర్ట్ ఇవ్వాలి. ఫిబ్రవరి 7న రాబోతోన్న ఈ మూవీని అందరూ చూసి సక్సెస్ చేయండి’ అని అన్నారు.






# మైత్రీ ద్వారా మరో డైరెక్టర్ బాలీవుడ్

బాలీవుడ్‌లో తెలుగు డైరెక్టర్లు సినిమాలు తీయడం ఎప్పుడో మొదలు పెట్టారు. ఇప్పుడేమీ కొత్తగా చేయడం లేదు. గతంలో రాఘవేంద్రరావు లాంటి సీనియర్ డైరెక్టర్లు సినిమాలు చేశారు. రామ్ గోపాల్ వర్మ బాలీవుడ్ కు వెళ్లి అక్కడ చేసిన హంగామా అంతా ఇంతా కాదు. ఆయన తర్వాత పూరీ జగన్నాథ్ కూడా బాలీవుడ్‌లో తన లక్‌ను చెక్ చేసుకున్నాడు కానీ అదేమీ వర్కవుట్ అవలేదు. ఇక ప్రెజెంట్ జెనరేషన్ డైరెక్టర్లలో సందీప్ రెడ్డి వంగా బాలీవుడ్ కు వెళ్లి అక్కడ సెన్సేషన్స్ క్రియేట్ చేశాడు. తన మొదటి సినిమా అర్జున్ రెడ్డిని బాలీవుడ్ లో కబీర్ సింగ్ పేరిట రీమేక్ చేసి బ్లాక్ బస్టర్ అందుకున్న సందీప్, రెండో సినిమా యానిమల్ తో ఏకంగా రికార్డులు క్రియేట్ చేశాడు. ఆ రెండు సినిమాలతో సందీప్ బాలీవుడ్ లో తనదైన ముద్ర వేసుకున్నాడు. ఇప్పుడు గోపీచంద్ మలినేని కూడా బాలీవుడ్ ఎంట్రీకి రెడీ అయిన సంగతి తెలిసిందే. బాలీవుడ్ సీనియర్ హీరో సన్నీ డియోల్ లీడ్ రోల్ లో రూపొందుతున్న జాత్ సినిమాతో గోపీచంద్ బాలీవుడ్ లోకి అడుగుపెట్టనున్నాడు. ఈ సినిమా ఏప్రిల్ లో రిలీజ్ కానుంది. టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మిస్తోంది. గోపీ మైత్రి బ్యానర్ లో వీర సింహారెడ్డి తీసి బ్లాక్ బస్టర్ అందుకున్నాడు. గోపీకి బాలీవుడ్ ప్రాజెక్టును సెట్ చేసింది మైత్రీ నిర్మాతలే. ఇప్పుడదే నిర్మాతలు మరో డైరెక్టర్ ను కూడా బాలీవుడ్ కు తీసుకెళ్లాలని చూస్తున్నారట. అతను మరెవరో కాదు, మైత్రీ బ్యానర్ లో వాల్తేరు వీరయ్య తీసిన బాబీ కొల్లి. వాల్తేరు వీరయ్య తర్వాత బాబీ తీసిన డాకు మహారాజ్ కూడా మంచి సక్సెస్ అందుకుంది. దీంతో ఇప్పుడు బాబీని బాలీవుడ్ కు తీసుకెళ్లే ప్రయత్నంలో భాగంగా అతనితో ఓ స్క్రిప్ట్ ను రెడీ చేయిస్తున్నారట మైత్రీ నిర్మాతలు. కథ రెడీ అయ్యాకు దానికి తగ్గ బాలీవుడ్ హీరోతో ఆ సినిమాను చేయాలని మైత్రీ నిర్మాతలు భావిస్తున్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**